తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 28 నవంబర్ 2024 | పేజీలు-24



## సీఎం సాబ్ సమాధానం చెప్పండి

- రేవంత్‌కు కిషన్ రెడ్డి ప్రశ్నలు
- తెలంగాణలో ప్రాజెక్టుల అమలు కోసం సమర్థవంతంగా, ప్రొయాక్టివ్‌గా పనిచేయాలని ప్రధాని మోడీ సూచించారు
- ప్రజాసమస్యల మీద ఎప్పుడూ దృష్టి పెట్టాలని.. ప్రభుత్వంతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు

న్యూఢిల్లీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బీజేపీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతో కలసి మోడీ దగ్గరకు వెళ్లారు కిషన్ రెడ్డి. ఈ భేటీ విశేషాలను ఆయన ప్రెస్ మీట్‌లో పంచుకున్నారు. తమకు కలిసే అవకాశం ఇవ్వాలని గత పార్లమెంటు సమావేశాల - మిగతా2లో

## మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్

- రెండు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్ధానికి దిగుతున్నారు.
- లగచర్ల అల్లర్ల ఘటన వంటి అంశాలపై ఇప్పటికే బీఆర్ఎస్ దూకుడుగా వెళుతోంది




హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీల మధ్య రోజు రోజుకు పొలిటికల్ వార్ తీవ్రమవుతోంది. రెండు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్ధానికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి పాలనపైన, ఇచ్చిన హామీల అమలు, హైడ్రా పేరుతో అక్రమ కట్టడాల కూల్చివేత, ఇళ్లు కూలిన బాధితుల విషయాలు, లగచర్ల అల్లర్ల ఘటన వంటి అంశాలపై ఇప్పటికే బీఆర్ఎస్ దూకుడుగా వెళుతోంది. మరో వైపు రేవంత్ రెడ్డి సైతం బీఆర్ఎస్ మాటల దాడికి ప్రతి దాడి చేస్తూనే ఉన్నారు. అయితే ఇక ఇప్పుడు మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్ కు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుందా అన్న చర్చ సాగుతోంది. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ఇప్పటి దాకా పక్కన పెట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కు పదును పెట్టనుందా అన్న చర్చ సాగుతోంది. కేసు పూర్వాపల్లోకి వెళితే.. తెలంగాణలో జరిగిన శాసన సభ ఎన్నికల తర్వాత గులాబీ పార్టీ బీఫాం అందుకుని గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ లు కాంగ్రెస్ లో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని - మిగతా2లో

## దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ - మిగతా2లో

## తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గితే కిరీటం ఏమీ పడిపోదు

- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురక
- ఆదానీ కోసం.. ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలి

హైదరాబాద్

దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి లగచర్లలో కూడా లెంపలేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వెంటనే లగచర్లలో అల్లుడి కోసం.. ఆదానీ కోసం.. ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని కేటీఆర్ అన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ల ముందు ఉందని తెలిపారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న - మిగతా2లో



# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్

-మొదటిపేజీ తరువాయి

కోరుతూ బీఆర్ఎస్ స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. తెలంగాణఅసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేకానంద రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఫిరాయింపుపై సుప్రింకోర్టు మార్గదర్శకాలను స్పీకర్ అమలు చేయడం లేదని ఆ పిటిషన్ లో పిటీషనర్లు పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. దీంతో అసెంబ్లీ కార్యదర్శి హైకోర్టుడివిజన్ బెంచ్ ను ఆశ్రయించడం జరిగింది. అయితే దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ ఇరువర్గాల వాదన విన్న తర్వాత తన తీర్పును ప్రకటించింది.రీజనబుల్ టైంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని తన తీర్పులో పేర్కొంది. అంటే స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు స్పష్టంగా ఎలాంటి గడువు విధించకపోవడం తో ఇక ఇప్పుడు ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై తుది నిర్ణయం స్పీకర్ ఎప్పుడు తీసుకుంటారన్న స్పష్టత లేదు. ఇప్పటి వరకు హైకోర్టు నిర్ణయం పైవేచి చూసిన కాంగ్రెస్ పార్టీ ఇక ఇప్పుడు ఆపరేషన్ ఆకర్షక్ కు తెర లేపుతుందన్న వాదనలు వినవస్తున్నాయి.తన ఢిల్లీ పర్యటన లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా కుటుంబ సభ్యుల వివాహ వేడుకలకు హాజరయ్యేందుకే అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే కాంగ్రెస్ హై కమాండ్ తోను ముఖ్యమైన విషయాలు చర్చించే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అందులో మంత్రి వర్గ విస్తరణ ఒకటి కాగా, మరో అంశం ఆపరేషన్ ఆకర్ష్. దీనికి కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనె బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునే దిశగా చర్యలు ఉంటాయని కాంగ్రెస్ సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలోనే పలువురు మంత్రులు 20-25 మంది గులాబీ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని, వాళ్లు వస్తే ఇక బీఆర్ఎస్ లో మిగిలేది కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు సహా మరో ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే అని చెప్పిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ హైకమాండ్ తో ఈ తాజా పరిణామాలన్నీ చర్చించే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ దూకుడు తగ్గించేందుకు శీతాకాల అసెంబ్లీ సమావేశాల ముందే కొద్ది మందిని పార్టీలో చేర్చుకోవాలా లేక జీహెచ్ఎంసీ ఎన్నికల ముందా అన్న చర్చ జరుగుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు టార్గెట్ గా ఆపరేషన్ ఆకర్ష్ జరుగుతుందని చెబుతున్నారు. శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ రూరల్ లో కాంగ్రెస్ కు ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉన్నారు. కాని గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ చతికిల పడింది. కంటోన్మెంట్ కు జరిగిన ఉపఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ ఒక్క స్థానంలో గెలిచింది. దీంతో గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి నజర్ పెట్టారు. అయితే గ్రేటర్ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాసం ఉండటంతో శీతాకాల సమావేశాల ముందే ఈ ప్రక్రియ ఉండవచ్చున్న వార్తలు వస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటయి దాదాపు ఏడాది కావోస్తోంది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి ముఖ్యమంత్రితో కలిపి 18 మందితో మంత్రి మండలి ఏర్పడాల్సి ఉంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏడాది నుండి 12 మందితోనే రేవంత్ సర్కార్ పాలన సాగిస్తోంది. మరో ఆరుగురు మంత్రులుగా ఎంపిక కావాల్సి ఉంది. అయితే ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా ఆరు మంత్రి పదవులు ఉద్దేశపూర్వకంగానే అలా అట్టిపెట్టినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పార్టీలో చేరిన ఒకరిద్దరు సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి వాగ్ధానం చేసినట్లు ఆ ఎమ్మెల్యేలు తమ సన్నిహితుల వద్ద చెప్పుకుంటున్నారు. మరికొందరు పార్టీలోకి రావాలంటే మంత్రి పదవుల తాయిలం చూపించాల్సిన అవసరం ఉంది. అందుకోసమే పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ చేయకుండా ఆగారని అటు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలంటే జీహెచ్ఎంసీ పరిధిలో మరి కొందరు సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను పార్టీలో చేర్చుకునే వ్యూహంతో రేవంత్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే వారికి మంత్రి పదవులు కట్టబెట్టి జీహెచ్ఎంసీ పీఠం కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్నట్లు కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు. అదే నిజమయితే త్వరలోనే గ్రేటర్ పరిధిలోని మాజీ మంత్రులు తిరిగి మంత్రి పదవులు దక్కించుకోవడం ఖాయం. ఏది ఏమైనా అటు జీహెచ్ఎంసీ ఎన్నికలు కావచ్చు. మరో వైపు పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కావచ్చు ఆపరేన్ ఆకర్ష్ కు గేట్లు తీసిందనే చెప్పాలి. మరో వైపు బీఆర్ఎస్ దూకుడు తగ్గించేందుకు కూడా ఈ అస్త్రాన్ని రేవంత్ రెడ్డి ఉపయోగించే అవకాశం ఉంది. అదే అయితే రానున్న రోజుల్లో తమ ఎమ్మెల్యేలను బీఆర్ ఎస్ చీఫ్ కేసీఆర్ ఎలా నిలువరిస్తారో వేచి చూడాలి.

# దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు

-మొదటిపేజీ తరువాయి

సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ ను అగౌరపరిచేలా మాట్లాడడం కేటీఆర్ కు తెలిసిన సంస్కృతి అని.. ఆయన చెప్పినట్లు వినకపోతే ఏ మాట పడితే ఆ మాట అనేస్తారా అంటూ తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమాక్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన భట్టి విక్రమార్క.. దేశంలో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాల్ని సాధిస్తుందని, బీజేపీ పనైపోతుందని వ్యాఖ్యానించారు.ఇటీవల జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ ఒటమిని ముందుపెట్టి చూపిస్తున్నారని.. మరి జార్ఖండ్ లో అద్భుత ఫలితాల్ని ఎందుకు చూడలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో కాంగ్రెస్ మంచి ఫలితాల్నే సాధిస్తుందని చెప్పిన భట్టి విక్రమాక్ర.. కర్ణాటకలో, కేరళ లో గెలిచింది కాంగ్రెస్ పార్టీనే అంటూ గుర్తు చేశారు. ఒక్క మహారాష్ట్రను మాత్రమే పరిగణలోకి తీసుకోవడమేంటని, వెస్ట్ బెంగాల్ లో, మధ్య ప్రదేశ్ లో గెలిచింది కాంగ్రెస్ కూటమి పార్టీలే అంటూ గుర్తు చేశారు. అన్ని చోట్ల ఒకే పార్టీ ఉండాలనే ఆలోచన ప్రజాస్వామ్యంలో మంచిది కాదని, అలాంటి ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ చేయదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే దేశంలో బీజేపీ పతన



మొదలైనట్లు కనిపిస్తుందని, కాంగ్రెస్ క్రమంగా పుంజుకుంటుదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక విషయాలపై లోతైన కసరత్తులు చేస్తుందన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక విషయాల్ని వెల్లడించారు. రిజర్వేషన్ల ప్రాతిపదికన స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే విషయమై.. త్వరలోనే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగా రాష్ట్రంలో అన్ని వర్గాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వెల్లడించిన భట్టి విక్రమార్క.. ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే పంపిణీ చేస్తామంటూ ప్రకటించారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని తెలిపిన ఉప ముఖ్యమంత్రి.. రైతు భరోసా విధివిధానాలపై త్వరలోనే స్పష్టతనిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో నూతన రేషన్ కార్డులను అందించలేదని కానీ ఇప్పుడు తమపై విమర్శలు చేస్తుండడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ప్రజలకు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి గెలిచిన బీఆర్ఎస్ ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చినట్లుగా 15 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసి చూపించిందని.. అర్హులైన అందరికీ కచ్చితంగా మాఫీ అందిస్తామని తెలిపారు.దేశంలోని ప్రజల్ని మతాల పేరిట భారతీయ జనతా పార్టీ విడదీస్తుందన్న భట్టి విక్రమార్క.. రాహుల్ గాంధీ మాత్రం ప్రజల్ని కలపాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. దేశ ప్రజలకు ఎవరి నిష్పత్తి ప్రకారం వారికి ప్రయోజనాలు చేకూర్చేందుకు కులగణన తీసుకువచ్చారని వెల్లడించారు. తెలంగాణాలో ఎవరి కులం ఎంత మేర ఉందనేది.. ప్రస్తుత సర్వే తర్వాత తెలుస్తుందన్న భట్టి విక్రమార్క, అవసరమైతే ఈ విషయమై డిబెట్ పెడదామని అన్నారు.ప్రభుత్వ అధికారులంతా తాము ఏది చెబితే అది వినాలని కేటీఆర్ భావిస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. అందుకే.. జిల్లా కలెక్టర్ ని పట్టుకుని సన్నాసి అంటూ తిట్టారని, ఆయనకు మర్యాద తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు బీఆర్ఎస్ పార్టీ చెప్పినట్లు వినరని, వాళ్లు చట్టం, నిబంధనల ప్రకారం వెళతారని తెలిపారు. కొద్ది రోజులుగా కేటీఆర్ ఏది పడితే అది మాట్లాడ్తున్నారని, ఆయనలా ప్రజా ప్రభుత్వంలో నిర్బంధ ఆంక్షలు లేవని తెలిపారు. తాము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని అన్నారు. గౌతమ్ అదానీ వ్యవహారంపై విచారణ జరగాలి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గురుకులాల నిర్వహణపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్న ఉప ముఖ్యమంత్రి.. తమను రాజకీయంగా విమర్శించేందుకు గురుకులాల్ని అడ్డం పెట్టుకోవద్దని హితవు పలికారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

**– డిఆర్డీఓ పీడీ జయదేవ్ ఆర్య**



జగదేవపూర్:27(ప్రజాజ్యోతి)

ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ అందిస్తుందని డిఆర్డీఓ పిడి జయదేవ్ ఆర్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మునిగడప గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్నరకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల బోనస్ అదనంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోస పోవద్దని సూచించారు. రైతులకు అందుబాటులో సన్న రకం వడ్ల కొనుగోలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం అధికంగా ఉన్న గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయా లని అధికారులకు ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు సహకరించాలని సూచి ంచారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో ఎంపీడీవో యాదగిరి, డిపిఎం వాసు దేవ్, ఏపిఎం కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఆర్ చేసి యువకుడిని కాపాడిన కానిస్టేబుల్

**– సిపి అనురాధ, ఏసిపి పురుషోత్తం అభినందనలు**



జగదేవపూర్:27(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వంటేరు సందీప్ రెడ్డి అనే యువకుడు ఆర్థిక సమస్యలతో మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. నమ్మదగిన సమాచారం మేరకు జగదేవపూర్ బ్లూ కోట్ కానిస్టేబుల్ లింగం లోకేషన్ ద్వారా సందీప్ రెడ్డి ఇంటికి వెళ్లి ఉరి వేసుకున్న గది తలుపులు పగులగొట్టి యువకుని కిందకు దించాడు. ఉరి వేసుకోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన సందీప్ రెడ్డికి వెంటనే సీపీఆర్ చేశాడు. యువకునికి స్పృహ రాగానే గజ్వేల్ ఆసుపత్రికి పంపించారు. గజ్వేల్ హాస్పిటల్ లో సందీప్ రెడ్డికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న సందీప్ రెడ్డి ఆరోగ్యం నిలకడగానే ఉంది. సిపిఆర్ చేసి యువకుని ప్రాణాలు కాపాడిన కాని స్టేబుల్ లింగంను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఏసీపీ పురు షోత్తం, యువకుని కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# నవంబర్ 29 దీక్ష దివాస్ విజయవంతం చేయండి

**– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్**

జగదేవపూర్:27(ప్రజాజ్యోతి)



చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొస్తే తెలంగాణ ద్రోహుల కబంధహస్తాలలో తెలంగాణ విలవిలలాడుతుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పానగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జగదేవపూర్ లో విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్ 29న సిద్దిపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దీక్ష దివాస్ కార్యక్రమం జరగనుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు హాజరు కానున్నారని కావున జిల్లాలోని పార్టీ ప్రముఖులు సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు , పిఏసిఎస్ చైర్మన్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి సకల జనులను కూడగట్టి ఉద్యమం చేసి తెలంగాణ సాధిస్తే నాడు తెలంగాణ వద్దని ఏకే 47లతో తెలంగాణ ఉద్యమ కారులను భయ భ్రాంతులకు గురిచేసిన అటువంటి కుటిల నాయకుని చేతిలో తెలంగాణ నేడు విల విలలా డుతుందని ఆరోపించారు. తెలంగాణను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుల పైన ఉందని ఇలానే చూస్తూ ఊరు కుంటే తెలంగాణ మిగలదని తెలంగాణ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్నాభిన్నం చేస్తున్నాడని, ఈ దీక్ష దివాస్ రేవంత్ రెడ్డికి చెంపపెట్టు కావాలని వారన్నారు.

# నల్లవాగు గురుకులంలో ఫుడ్ అండ్ సేఫ్టీ కమిటీ ఆకస్మిక తనిఖీ

సిర్గాపూర్ నవంబర్ 27(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గురుకులంలో బుధవారం ఫుడ్ అండ్ సేఫ్టీ కమిటీ ఆకస్మిక తనిఖీ చేశారు. కమిటీ అధికారులు తహసీల్దార్ ఉమాశంకర్, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈవో నాగారం శ్రీనివాస్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల సందర్శించారు. పాఠశాల పరిసరాలు, డార్మిటరిలో సౌకర్యాలు, మరుగుదొడ్లు, స్థితిగతులు, డైనింగ్ హాల్, త్రాగునీటి వ్యవస్థ వంటి వాటిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మెను ప్రకారం వండిన భోజనాన్ని వారు తిని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు చాల రుచికరమైన ఆహారం అందిస్తున్నట్లు తెలియా జేశారు. పిల్లలకు ఆహారం కలుషితం కాకుండా, పిల్లల ఆరోగ్యం పట్ల, చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య, సిఆర్పి శివకుమార్, భాను హెల్త్ సూపర్ వైజర్ పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ప్రజాపాలన

**-జిన్నారం మండలం లో కళాకారుల కళా ప్రదర్శన**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి(నవంబర్27)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రజాపాలన ప్రగతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న సంగారెడ్డి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల కళాయాత్రలో భాగంగా ప్రజా పాలనకు ఏడాది గడుస్తున్నా సందర్భంలో ప్రజా విజయోత్సవాలు జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు జిన్నారం మండలంలోని వావిలాల, మంగంపేట గ్రామాలతో పాటు జిన్నారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కళజాత కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట – పాట – మాట' ద్వారా ప్రజలకు వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించరు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, ఉద్యోగ నియామకాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షలకు పెంపు, మహిళలకు వడ్డీలేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ వంటి తదితర పథకాలకు సంబంధించి పాటల రూపంలో ఆలపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందని వివరించారు. కళాకారుల ఆటపాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి రమేష్, ఎన్ దుర్గేష్, ఎస్ మల్లేష్, పి సంధ్య, ఈ వినేష్, బి నవీన్,జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహరసుతుడు అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 27(ప్రజా జ్యోతి )

125 – గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... అయ్యప్ప నామ స్మరణతో చేపట్టే ప్రతీ పనిలో విజయం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, నాయకులు మూసా ఖాన్, ఇమ్రాన్ బెగ్, వాహీద్, శాకీర్, మక్సుద్ అలీ, శ్రవణ్, జునైద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు యువత,విద్యార్థి లోకం ఆలోచించాలి

-ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 27(ప్రజా జ్యోతి )



భగత్ సింగ్ మేనల్లుడు నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాంధీనగర్, జగద్గిరి గుట్ట, మక్దుమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి షాపూర్ నగర్ విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వంతంగా చదివి ఆలోచించే గుణం కలిగివుండెవరని అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాధానాలు రాబట్టేవారని అందుకే తన జీవితంలో ఎవరు చెయ్యని సాహసాన్ని చేసి ఈ దేశ స్వాతంత్రం కోసం ఆశువులు బాసరని అన్నారు. తన చుట్టు ఉన్న సమాజాన్ని చూస్తూ అప్పటికే ఉన్న మత, కుల,లింగం లాంటివి మనుషులను విభజించటానికే ఉపయోగపడుతున్నాయని అలాంటి విభజన ఉండొద్దు అంటే ఈ దేశంలో అందరూ సమానులే అనేభావన తీసుకురావాలని ఆనాడే 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు ముఖ్యంగా యువత, మహిళలు కులం,మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాలని, శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరాడని అన్నారు. అంతే కాకుండా ఈ దేశ సంపద కొంత మంది చేతిలో కేంద్రీకృతం కాకుండా అందరికి చెందాలని దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించవచ్చు అని అన్నారు. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని, చదివిన చదువును ఆచరణలో చూపాడు కాబట్టే అయినా ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా, చైతన్యం అందిస్తునె ఉన్నారని కావున భగత్ సింగ్ గురించి మాట్లాడాలని అప్పుడే ప్రజాస్వామ్యం ను బతికించు కోగల్గుతామని అన్నారు.కావున యువత విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని అన్నారు. భగత్ సింగ్ ఆనాడే మతం పేరుతో జరిగిన దోపిడీని, దౌర్జన్యాలను వ్యతిరేకించాడని, నేడు భగత్ సింగ్ బతికి ఉంటే మత రాజకీయాలను వ్యతిరేకించేవారని అన్నారు.ఈ సందర్భంగా గాంధీనగర్ లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలకగా, జగతగిరిగుట్ట, భగత్ సింగ్ మార్గ్లో సిపిఐ నాయకులు, విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు స్వాగతం పలికారు. సంఘమిత్ర ,పటేల్, ఫ్రీడమ్,నాగార్జున, సాధన, బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశ భక్తి గేయాలా పై డాన్స్ చెయ్యగా, పోటీలో గెలిచిన వారికి బహుమతులుఅందచేశారు. ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, భాస్కర్ బృందం, వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజని నింపారు ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యదర్శి నేతృత్వం వహించగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్, జనవిజ్ఞాన వేదిక నాయకులు వరప్రసాద్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి, మండల కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణ, సత్యప్రచారక్ మోహన్ బైరాగి, డాక్టర్ రోష్ని, డాక్టర్ సోము మర్ల, డాక్టర్ జతిన్, రచయిత దీవి కుమార్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు సధనంద్, రాములు, సీ. వెంకటేష్, సహాదేవ్ రెడ్డి, కే.వెంకటేష్, నర్సింహా రెడ్డి, రాంరెడ్డి, బాలరాజ్, రమేష్, ,దావీద్, వాసు, సామెల్, రవి, నాగప్ప, సాయిలు,ఇమామ్ బాలాజీ, కనకయ్యలు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు సంతోష్ వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు.

# డిసెంబర్ 7,8 తేదీలలో జరుగు సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

కుత్బుల్లాపూర్ నవంబర్ 27(ప్రజా జ్యోతి )




సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో జరుగు ప్రారంభ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు . బుధవారం షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 7,8 తేదీలలో కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో సిపిఎం 3వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 7న ప్రారంభ సభ జరుగుతుందని ఈ సభకు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.7, 8 తేదీలలో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని పాలక పార్టీలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అన్నారు . ఈ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం ,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిజి నరసింహారావు పాలడుగు భాస్కర్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సత్యం లు పాల్గొంటారని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో జరిగే జిల్లా మహాసభలకు సాయం సహకారాలు అందించి పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు పసుల అంజయ్య రావుల స్వాతి ,కే కరుణాకర్ ఈ దేవదానం, మరియు కే శీను, కనకయ్య యాదవ రెడ్డి, సద్దాం నవీన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం




జహీరాబాద్, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. న్యాయవాదులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైం గురించి వివరించారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుప వచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యాంగా ఉంచ బడతాయని తెలియ జేసారు. బాల్య వివాహ నిరోధకత పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు సృజన, అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకుల మృతి

– ముగ్గురికి గాయాలు




అల్లాదుర్గం నవంబర్ 27 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. అతివేగంతో కారు డివైడర్ను ఢీకొనడంతో తండ్రి కొడుకులు మృతిచెందగా ముగ్గురికి గాయాలు అయిన సంఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం 161 జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన దేశ్ ముక్ రాజశేఖర్ తన కుటుంబంతో హైదరాబాదు నుండి బోధన్ కు వెళ్తుండగా అల్లాదుర్గం 161 జాతీయ రహదారిపై వేగంగా బ్రిడ్జిని విరు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో రాజశేఖర్ (49) మరియు తండ్రి శివరాజ్ (70) కు తీవ్ర గాయాల య్యాయి. మరో ముగ్గురికి స్వల్ప గాయాల పాలయ్యారు. సంఘటన స్థలానికి ఎస్సై ప్రవీణ్ రెడ్డి తన సిబ్బందితో చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వీరిని తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాజశేఖర్ మృతి చెందారు. మిగతా వారిని మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి తరలించగా చికిత్స పొందుతూ రాజశేఖర్ తండ్రి, శివరాజ్ మృతి చెందారు. మిగతావారు గాయాలతో బయటపడ్డారు. మృతిని అన్న దేశ్ముఖ చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించండి

**-మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్**



అల్లాదుర్గం నవంబర్ 27 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లాదుర్గం లోని కస్తూర్బా బాలికల విద్యాలయం, బిసి బాలికల వసతి గృహం, బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, టాయిలెట్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సూపరింటెంట్ శంకర్, ఎంపీ ఓ లింగప్ప, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి...**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట్ జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా నేరాల కు సంబంధించిన రికార్డులు సైతం పరిశీలించారు. నేరాలకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. వచ్చే నెల డిసెంబర్ 14వ తేదీన లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. లోక్ అదాలత్ లో ఆయా కేసులకు సంబంధించిన పలువురు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ సూచించారు.. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పి ప్రసన్న కుమార్ .. పేట ఎస్సై శంకర్ ఏఎస్ఐ విట్టల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో హైదరాబాద్

చేవెళ్ల నవంబర్ 27(ప్రజా జ్యోతి):

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని సమత సైనిక్ ద రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేష్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో మాలల సింహ గర్జన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 1న హైదరాబాద్ జింఖానా మైదానంలో జరగబోయే మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. హలో మాల చలో హైదరాబాద్ నినాదంతో జరిగే ఈ కార్యక్రమానికి మాలలంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచినపల్లి రామస్వామి, సమత సైనిక్ ద ల రాష్ట్ర సెక్రటరీ మాచినపల్లి రామచంద్రయ్య, ఆలూరు జై భీమ్ యూత్ అధ్యక్షులు నర్సింలు, పృథ్వి, శివకుమార్, బేకరీ చరణ్ రాజా, అనిల్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ అభివృద్ధి మోడీతోనే సాధ్యం

**- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్**

**- కాంగ్రెస్ దరిద్ర పాలన ప్రజలకు తెలిపేందుకు డిసెంబర్1 నుంచి బైక్ ర్యాలీ**

**- చేవెళ్లలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం**

చేవెళ్ల నవంబర్ 27(ప్రజా జ్యోతి):

దేశ రక్షణ అభివృద్ధి ప్రధాని మోడీ తోనే సాధ్యమని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా బీజేవైఎం క్రియాశీల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో చేవెళ్ల బీజేవైఎం కన్వీనర్ దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా బీజేవైఎం క్రియాశీల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ పాలన వల్లే ఈ దేశం పటిష్టంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున పూర్తి చేయాలన్నారు. పార్టీని పటిష్టంగా చేయాల్సిన బాధ్యత బీజేవైఎం కార్యకర్తలు నాయకులకుపై ఉందన్నారు. ఈ దేశం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉపాధి కల్పించాలన్న విద్యార్థులకు ఉన్నత చదువులు అందాలన్న శత్రు దేశాల నుండి దేశాన్ని కాపాడాలన్న అది కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలో సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్రంలో



సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ దరిద్ర పాలన ప్రజకు తెలిపేలా డిసెంబర్ 1 నుండి 5వ వరకు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనింగ్ సెల్ కన్వీనర్ సుజేంద్ర శర్మ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తేలి అనంతరెడ్డి, మల్గారి వైభవ్ రెడ్డి, సీతారాం రెడ్డి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మల్కారి మధుకర్ రెడ్డి, మొయినాబాద్ బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, షాబాద్ బీజేవైఎం మండల అధ్యక్షులు మహేష్, చేవెళ్ల టౌన్ బీజేవైఎం అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చేగూరి ప్రవీణ్ రెడ్డి, భాస్కర్, భార్గవ్ రెడ్డి, శ్రీతంరెడ్డి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ రైతుల పన్నుల బకాయిలు లేకుండా చేస్తాం

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-చటాన్ పల్లి బీవి రావు నగర్ పౌల్ట్రీనీ సందర్శించిన మంత్రి తుమ్మల**

**-మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే శంకర్ తదితరులను సన్మానించిన పౌల్ట్రీ రైతులు**

నందిగామ, నవంబర్ 27(ప్రజాజ్యోతి):



షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన పన్నుల బకాయిలను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్ పల్లి వార్డులో గల బివి రావు నగర్ పౌల్ట్రీ ప్రాంతాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మరో మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య, సీనియర్ నేత తాంద్ర కాశీనాథ్ రెడ్డి, మాజీ బీపీ శివ శంకర్ గౌడ్ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా బివి రావు నగర్ పౌల్ట్రీ స్థానికులు రైతులు బండ్ల శివ బాబు, రవి శ్రీను సందీప్ కాపారామారావు మదమంచి ఆనంద్ రావు మాకినేని వెంకటనారాయణ అర్జున్ రెడ్డి ముఖపాటి మల్లేశ్వరరావు మన్నవ సాంబశివరావు నువ్వుల శ్రీనివాసరావు గుదే వసంతరావు బొల్లినేని కోటేశ్వరరావు పేరు నాగమల్లేశ్వరరావు నసీరుద్దీన్ శ్రవణ్ మన్నవ హనుమంతరావు తదితరులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రి తదితర అతిథుల కోసం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అనంతరం మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఇలాంటి నష్టం కల్పించకుండా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. స్థానిక రైతులు గతంలో కూడా పౌల్ట్రీ పరిశ్రమ పనుల సమస్యను తనకు చెప్పారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు తాను కొనసాగలేదని, తను ఇప్పుడు ఈ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇదే సమస్య తన దృష్టికి వచ్చిందని మంత్రి వివరించారు. ఈ సమస్యను తీర్చేందుకు రైతుల బకాయిలు ఎత్తివేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతుల సమస్యను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తప్పకుండా ముఖ్యమంత్రి కి ఈ విషయాన్ని స్వయంగా వివరించి రైతు పన్ను బకాయిలు ఎత్తివేసే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సమస్యకు సంబంధించిన నివేదికను సెక్రెటరీ పంపించానని అది రాగానే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని మంత్రి తుమ్మల అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పౌల్ట్రీ పరిశ్రమ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గత ప్రభుత్వంలో మిగిలిపోయిన ఈ సమస్యను తాము పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మలతో పాటు తమకు మంచి ఆతిథ్యం ఇచ్చిన పౌల్ట్రీ రైతులకు సానికులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ఎమ్మెల్యే శంకర్ తదితరులను స్థానికులు ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అంతకన్నా ముందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి తుమ్మల ఎమ్మెల్యే శంకర్ తదితర స్థానికులు ఘనంగా నివాళులు అర్పించారు.

# కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్
- ఎమ్మార్వో వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల వినతి
- నేడు, రేపు మండల కేంద్రంలో  కార్మికుల ధర్నా



**యాచారం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు తమ పెండింగ్ బిల్లుల కోసమై నేడు, రేపు రెండు రోజులు మండల కేంద్రంలో నిర్వహించనున్న ధర్నా నేపథ్యంలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ముందు వినతి అందజేశారు. అనంతరం చందు నాయక్ మాట్లాడారు. కార్మికులు వేలాది రూపాయలు వెచ్చించి అప్పులు తీసుకొచ్చి పేద విద్యార్థులకు నాణ్యమైన తిండి పెడుతున్న కార్మికులకు నెలనెలా బిల్లులు రావడం లేదన్నారు. నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కొండెక్కి కూర్చున్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు  మెస్ చార్జీలు  పెంచాలన్నారు. ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికుల న్యాయ బద్ధమైన డిమాండ్ల ను సాధించు కోవడానికి కార్మికులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొనాలని కోరారు. యూనియన్ మండల అధ్యక్ష, కార్య దర్శులు నరేందర్, పద్మ ఇతర కార్మికులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# మచ్చలేని మహానాయకుడు  ప్రజలతో మమేకమై అభివృద్ధిలో ముందుకు సాగుతున్న మహానేత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**యాలాల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**





వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ అభివృద్ధిలో ప్రజలు తో మమేకమై ముందుకు సాగుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు కో ఆప్షన్ జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా అన్నారు, సంవత్సరం లోనే పరిపాలన దీక్షనుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి మచ్చలేని మహా నాయకుడిగా ముందుకు సాగుతున్నాడని కొన్ని ఆడారు పిలిస్తే  ప్రజలకు నేనున్నానంటూ భరోసానిస్తూ వారంలో నాలుగు రోజులు తాండూర్ లోనే ప్రజలకు సమయం ఇస్తున్న నాయకుడని కొనియాడారు ప్రతిపక్షం విపక్షం అనేది లేకుండా ప్రజల పక్షాన పని చేస్తున్నారని అన్నారు వందల కోట్ల రూపాయలను తాండూర్ అభివృద్ధికి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అహర్నిశలు సబ్బండ వర్గాల ప్రజల కోసం  పనిచేసే నాయకుడు అన్నారు డిసెంబర్ 7న ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరకాలాన్ని పూర్తిచేసుకొబోతున్న సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు మరో నాలుగు సంవత్సరాలలో తాండూరు రూపురేఖలు మార్చే దిశగా అడుగులువేయాలని అయన  ఆకాంక్షించారు,

# చౌడాపూర్ మండల విద్యాధికారి కొత్తపల్లి పాఠశాలల సందర్శన

-పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారి

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 27 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి పాఠశాలను చౌడాపూర్ మండల విద్యాధికారి శ్రీ రామచంద్ర సందర్శించడం జరిగింది.ప్రార్థన సమావేశంలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులందరూ రెగ్యులర్గా పాఠశాలకు రావాలని మంచిగా చదువుకొని అన్ని పోటీ పరీక్షలలో ముందంజలో ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.తరువాత పదో తరగతి నీ సందర్శించి విద్యార్థులకు వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విషెస్ తెలపడం జరిగింది.కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి రవికుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ మరియు కెరీర్ గైడెన్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్కు సంబంధించి ఒక క్లాసు నిర్వహిస్తే బాగుంటుందని, విద్యార్థులు పరీక్షల్లో ప్రణాళిక బద్ధంగా చదవ డానికి, భవిష్యత్తును ఉన్నతంగా మలుచు కోవ డానికి ఉపయోగ పడుతు ందని విద్యాధి,కారిని కోరడం జరిగింది. దానికి త్వరలో నే అట్టి ఏర్పాటు చేస్తామని విద్యాధికారి చెప్పడం జరిగింది. విద్యార్థులకు సక్రమంగా భోజనం మెనూ ప్రకారం అందుతుందా అని విద్యార్థులను అడిగి మరీ తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థులు సాయంత్రం స్పెషల్ క్లాస్సెస్ ఉండడంవల్ల  స్నాక్స్ అందించాలని కోరడం జరిగింది.ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని విద్యాధికారి గారు హామీ ఇవ్వడం జరిగింది.



# నేడు సత్య సాయి సేవా సమితిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**

నేడు వికారాబాద్ సత్యసాయి సేవా సమితి సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సత్యసాయి సేవా సమితి  కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు. నవంబర్ 28న గురువారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మ్యాక్సీవిజన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డా సత్యనారాయణ గౌడ్ ,సేవాదళ్ సభ్యులు తెలియజేశారు. సద్గురు సాయి రామ్ హాస్పిటల్ దగ్గర,బస్ స్టేషన్ ప్రక్కన సాయి సేవా సమితి సమక్షంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని మిగతా వివరాలకు 9440002100, 9989916290 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.




# అయ్యప్ప స్వామి మహా పడిపూజ

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్  నవంబర్ 27( ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలి లో ఈరోజు ప్రసాద్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్య క్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, గురు స్వామి బెజ్గాం శ్రీను, నాయకులు శ్రీధర్ ముదిరాజ్,రాజుముదిరాజ్, మరియు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో 63 మంది విద్యార్థులకు వైద్య పరీక్ష నిర్వహించిన డాక్టర్ భాస్కర్




**బషీరాబాద్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల ఎంపీపీఎస్ కొర్విచేడ్ విలేజ్ పాఠశాలలో బుధవారం రోజు డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో 63 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో నలుగురు విద్యార్థులను తాండూర్ లోని జిల్లా ఆసుపత్రికి ఐ చెకప్ చేసు కోవడానికి రెఫర్ చేయడం జరిగింది. మిగతా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మరియు ఐరన్ పోలిక్ యాసిడ్ సిరప్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాను చైతన్య, ప్రధానోపాధ్యాయులు నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు జగదీష్, సుభాష్ ,ఏఎన్ఎం, అంగన్వాడి తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి సాగు

**యాలాల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడానికి తేలికపాటి నేలలు చాలా అనుకూలంగా ఉంటాయని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం ఏరువాక కేంద్రం తాండూరు ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో పవన్ రెడ్డి పొలంలోక్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విత్తనాలు సరైన లోతులో విత్తుకోవడం ద్వారా మంచి ఫల సాయం వస్తుందన్నారు. అధిక సాంద్రత పత్తిలో కలుపు నివారణకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలన్నారు. కలుపు నియంత్రణకు మందులను సకాలంలో వాడడం వల్ల ఫలసాయం అధికంగా వస్తుందన్నారు. ప్రతి రైతు ఎరువుల మోతాదు నీటి యాజమాన్యం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు యమున తదితరులు పాల్గొన్నారు.

# డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు.

**– జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**




డయల్ 100 కాల్స్ పై నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పోలీసు అధికారులను హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలన్నారు, కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి కంప్లైంట్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని. సీసీటీవీ ల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీల ఏర్పాటుకు తోడ్పాడాలి. ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టిలని. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదని నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ య. రవీందర్ రెడ్డి , పరిగి, వికారాబాద్, తాండూర్ ఏ ఆర్, డి.ఎస్.పి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఆర్ఐ లు,ఇన్స్పెక్టర్ లు, ఎస్సై లు, ఆర్ఎస్సై లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గృహ ప్రవేశం శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేయంఆర్



**పరిగి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**

పరిగి మండలం రంగ గ్రామములో బుధవారం జరిగిన కుర్వ వెంకటయ్య వారి గృహ ప్రవేశం శుభకార్యం లో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు మాజీ ఎంపీపీ కరణం అరవింద రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రంగాపూర్ మాజీ సర్పంచ్ విజయ్, నాగేందర్ రెడ్డి, సూరప్ప, రంగాపూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

**–జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ నర్సింలు**



**మోమిన్ పెట్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి )**

భారతదేశ వ్యాప్తంగా జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ నర్సింలు అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు బాల్యవిహాలు అరికట్టాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బాల్యవిహాలు అరికట్టాలని గ్రామాలలో అంగన్వాడి టీచర్స్ శ్రద్ధ వహించాలని అన్నారు బాల్యవిహాలు జరిగే విషయాలను వెంటనే ఉన్నతాధికారులకు తెలుపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విమల అంగన్వాడి టీచర్స్ ప్రమీల వసంత రేణుక భాగ్య మమత ఆశా వర్కర్స్ కిషోర్ బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య టెస్టులు చేయించాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**

జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్ లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయమును పరిశీలించారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ శీత కాలంలో వచ్చే వ్యాదులపై హాస్టల్ సిభంది కి మరియు విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ హాస్టల్స్ పాటశాలలో విద్యార్థులు ఆరోగ్య స్టితి గతులను పరిశీలించి అవసరమైన వారికీ చికిత్స నిస్తూ అవగాహనా కలిపించాలని అన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని , జిల్లాలో ఉండే అన్ని స్కూల్స్ లో ఉండే విద్యార్థులకు శీతాకాలం దగ్గు జలుబు, జ్వరము వచ్చే అవకాశమున్నందున విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేయాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాదికారి వెంకట రవణ, డిప్యూటీ డి ఏం అండ్ ఎచ్ ఓ జీవరాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా హమాలీ కార్మిక సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

**–కార్మికుల హక్కులకు భంగం కలగనివ్వం**
**–కార్మికులకు వెన్ను దన్నుగా నిలుస్తాం**
**–మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న**
**–మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి**

**తాండూర్ నవంబర్ 27 ప్రజా జ్యోతి :**



తాండూరు పట్టణం నెహ్రూ గంజ్ హమాలి కార్మిక సంఘం 2024–2026 ఎడాదికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో హమాలి కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా ముస్టివల్లె భీమప్ప, అధ్యక్షులుగా మస్తిపురం చిన్న అంజప్ప, ఉపాధ్యక్షులుగా డి. అశోక్, ప్రధాన కార్యదర్శిగా చంద్రబండ నర్సిములు, ప్రథమ సహాయ కార్యదర్శి గుండప్ప, ద్వితీయ సహాయ కార్యదర్శి వీరేశం, కోశాది కారులుగా కె. బాలప్పలను ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో హమాలి కార్మిక సంఘం నూతన కార్యవర్గంచే పదవి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇట్టి కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఆర్బిఎల్ కంపెనీ సీఈవో బి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షా కార్యదర్శులను సన్మానించిన బాధ్యతలు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ధనవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారికి వెన్నుదన్నుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గంజి వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి చేయూత

**–ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్**

**రాయపోల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**



పేదరికంతో ఆడబిడ్డ పెళ్లి చేయాలంటేనే తల్లిదండ్రులకు గుండె భారంగా అవుతుందని నిరుపేద యువతీ వివాహానికి మానవత్వంతో చేయూతనివ్వడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో నిరుపేద యువత వివాహానికి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలు ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సూరంపల్లి గ్రామానికి చెందిన గంగాధరి స్వరూప– సైదయ్య దంపతులకు ముగ్గురు కూతుర్లు కాగా గతంలో పెద్ద కూతురు వివాహం చేశారు. రెండవ కూతురు స్వాతి వివాహం చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి రాగా మా వంతు సహకారంగా ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతి వివాహానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా మానవతావాదులు వీరి వివాహానికి సహాయం చేసి ఆడబిడ్డ పెళ్లి ఘనంగా జరగడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు,ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, స్వాతి, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టుపురుగులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**-పట్టు పరిశ్రమ శాఖ ఏడి ఇంద్రసేనా రెడ్డి**

**చిన్నకోడూర్ ,నవంబర్ 27( ప్రజా జ్యోతి) :**

మండల పరిధి చంద్లాపూర్ గ్రామంలోని పట్టుపురుగులు పెంచే రైతులు వాటికి రోగాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడి అధికంగా వస్తుందని పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం రైతు దినోత్సవం సందర్భంగా చంద్లాపూర్ గ్రామంలో పెద్దోళ్ల నరసింహులు వ్యవసాయ క్షేత్రం వద్ద ములుగు పట్టు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలోని పట్టు రైతులకు అవగాహన సదస్సులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టుపురుగులకు రోగాలు రాకుండా నాణ్యమైన ఆకును అందివ్వాలని తెలిపారు. మల్బరీ తోటలకు పచ్చిరొట్ట పశువుల పేడ తదితర సేంద్రియ ఎరువులను వేయడం వల్ల ఆకు నాణ్యతగా వస్తుందన్నారు. పట్టుపురుగుల షెడ్ లో పురుగులకు అవసరమైన ఉష్ణోగ్రత ఉంచాలని, వాటికి పెంపకానికి సరిపోయేంత స్థలం కేటాయించాలని, రోగాల నివారణకు విజేత, బ్లీచింగ్ పౌడర్, సున్నం, అస్త్ర, ఫార్మాలిన్ వంటి మందులను అధికారులు సూచించిన మోతాదులోనే వాడాలని తెలిపారు.పాలపురుగు, సున్నం కట్టు రోగం, నాన్ స్పిన్నింగ్ తదితర రోగాలు రాకుండా ఎలాంటి మందులు వాడాలో



వివరించారు. మల్బరీ తోటకు ఎరువులు ఏవేవి ఏ మోతాదులో వాడాలో తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్, సెంట్రల్ సివిల్ బోర్డ్ టెక్నికల్ అధికారి రాఘవేందర్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి శర్మ, మల్లేశం, జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్ద ఐలయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నరసింహులు, రంగదాసు, బి. నర్సింలు, పిల్లి శీను, బి. మహేష్, రామచంద్రం, యాదగిరి, జిల్లాలోని వివిధ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ

**-ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక దిగుబడి**

**రాయపోల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**

రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడును పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ పంటలు, వడ్డేపల్లిలో డ్రాగన్ ఫ్రూట్ పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ డ్రిప్ మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుంది. మొక్క 30 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలి. తద్వారా చెట్టు యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుంది. తద్వారా 36 నెలల వయసులో గెలల బరువు బాగా వస్తుందన్నారు. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చు. ఐదు సంవత్సరాల తర్వాత ఆయిల్ ఫాములో కోకో పంట కూడా వేసుకోవచ్చు. దీనివలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చున్నారు.తెలంగాణ



ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం.గేలలు ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుంది. 2025 జూన్ నాటికి నంగునూరు మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉంది.ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు మొక్కజొన్న, వేరుసెనగ, పప్పు, ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనేయులు, ఏఈఓ మధులిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల ఎజెండా కాదు ప్రజల ఎజెండాయే ప్రజా సంకల్ప దీక్ష

**-జేఏసీ చైర్మన్ డా.ఆర్ పరమేశ్వర్**

**-సభా స్థలాన్ని పరిశీలించిన జేఏసీ నాయకులు**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

పార్టీల ఎజెండా కాదు ప్రజల ఎజెండాయే ప్రజా సంకల్ప దీక్ష అని జేఏసీ చైర్మన్ డా.ఆర్ పరమేశ్వర్ అన్నారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని అంబెద్కర్ సర్కిల్ వద్ద దీక్ష స్థలాన్ని జేఏసీ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల ఎజెండా , ఆకాంక్ష ను సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాడమే దీక్ష యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఎంతో ఘన కీర్తి చాటుకున్నటువంటి చేర్యాల ప్రాంతం 2009 నియోజకవర్గం కోల్పోవడంతో తన అస్తిత్వమే ప్రశ్నర్థకంగా మారిందన్నారు. చేర్యాల కు పూర్వ



వైభవం తీసుకురావడం కోసం నాలుగు మండలాల ప్రజలు ఇంటికొకరు చొప్పున తరలివచ్చి మన ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజేఏసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, గిరి కొండల్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, కొమ్ము రవి, ముంజే మల్లేశం, గద్దల మహేందర్, ఆడెపు చంద్రయ్య, మ్యాక మల్లేశం, బందీగ రాకేష్ కృష్ణ, చెరుకు రమణా రెడ్డి, తడక లింగం, బైరగోని భానుగౌడ్, మెరుగు కృష్ణ, బత్తిని నర్సింహులు గౌడ్, పాల లక్ష్మీ నారాయణ, ఈరి భూమయ్య, సనాది భాస్కర్, జంగిలి యాదగిరి, కర్క సంతోష్ రెడ్డి, పిల్లి చంద్రం, గూడెపు మహేష్, కత్తుల భాస్కర్ రెడ్డి, పోతుగంటి ప్రసాద్, తాటికొండ వేణుగోపాల్, సుందరగిరి సత్యనారాయణ, ఒగ్గు మల్లేశం, తాటికొండ సదానందం,గూడ రాజిరెడ్డి, ర్యాకం ప్రభాకర్ ,కత్తుల నర్సింహా రెడ్డి, మల్లేష్, రాజు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈనెల 29న జాబ్ మేళా

**– వికారాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**

జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు నవంబర్ 29 శుక్రవారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ తెలిపారు. అపోలో ఫార్మసీ లో సుమారు 50 పోస్టులు ఉన్నాయని వీటికి అందరు అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి -ఫార్మా, డి-ఫార్మ్ , ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ ఉద్యోగాలు వికారాబాద్, మోమిన్ పేట్ లోని ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు





**రాయపోల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి**

రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని సువర్ణ అన్నారు. బుధవారం రాయపోలు మండలం అంకిరెడ్డిపల్లి లో ఆయిల్ ఫామ్, వడ్డేపల్లి లో డ్రాగన్ ఫ్రూట్ తోటను సాగు చేస్తున్న బొనగిరి నాగరాజు తోటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే ఎస్సీ , ఎస్టీ రైతులకు 100%,ఇతరులకు 90% సబ్సిడీపై డ్రిప్పు, మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడి వస్తుందన్నారు. 2025 జూన్ నాటికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లాలో 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర్ పంటలు మొక్క జొన్న వేరు శనగ ఇతర పంటలను సాగు చేసి దిగుబడులు పొందవచ్చు అన్నారు. ఆమె వెంట ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనేయులు, ఉద్యాన అధికారి రమేష్ , రైతులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయి

**-డీసీసీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**

సిద్దిపేట ప్రజాజ్యోతి :



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మందపాండు ను నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జ్యోతి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి ప్రజలను నిత్యం అంటూ కష్టపడుతూ ప్రజలకు ఏకష్టం వచ్చిన స్వచ్ఛంద సేవలు అందించాలని గుర్తు చేశారు నిత్యం పార్టీ కోసం చురుకుగా పనిచేస్తూ పార్టీ బలవృతానికి కృషి చేస్తున్నందుకు సేవలను గుర్తించి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది అన్నారు అనంతరం మండపం మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండే సేవలను అందిస్తానని భవిష్యత్తులో మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది



సిద్దిపేట ప్రజాజ్యోతి :

విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మహేష్ అన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో విద్యా బోధన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టర్ ఉద్యోగులు మండల వనరుల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయకపోవడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రెగ్యులరైజ్ అయ్యేంత మటుకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. 15 రోజులలో తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని తేల్చి చెప్పారు. అనంతరం తమ డిమాండ్ల వినతిపత్రాన్ని ఎంఈఓ ప్రవీణ్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు బాలరాజు, కిష్టయ్య, స్వప్న విజయ చంద్రకళ, మతిన్ ,స్రవంతి పలువురు పాల్గొన్నారు.

## ప్రజల జీవన స్థితిగతులపై అధ్యయనం

జడ్చర్ల నవంబర్ 27 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందు తున్న ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు ఫీల్డ్ విజిట్ లో భాగంగా నియోజకవర్గంలోని నవాబుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ప్రజల జీవన స్థితిగతులను అధ్యయనం చేశారు. ఈనెల 23న తీగలపల్లి గ్రామానికి చేరుకున్న అధికారులు ఆ గ్రామంలో నాలుగు రోజులపాటు నివసించి గ్రామంలోని ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, అక్షయపాత్ర ఫౌండేషన్ వంటగదిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. మండలంలో సివిల్ సర్వీస్ అధికారుల పర్యటన పూర్తి కావడంతో మండల అధికారులు వారికి శాలువాలు కప్పి సన్మానం చేసి సాదరంగా వీడ్కోలు పలికారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గం





హుస్నాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఇటీవలే నూతనంగా నియమించిన మార్కెట్ కమిటీ కార్యవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, మార్కెట్ కమిటీ సభ్యులు బోడిగ పరుశ రాములు, పత్తిపాక తిరుపతి, ఒరుగంటి భారతీదేవి, పోతుగంటి బాలయ్య, మహమ్మద్ కుతుబుద్దీన్, బొంగోని శ్రీనివాస్, లావుడియా భిక్యా నాయక్, మడప యాదవ రెడ్డి కరంటోతు రవి, బాయికాని శ్రీనివాస్, తేరాల మారుతి, తణుకు ఆంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచం అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# జీతభత్యాలు రాక ఆర్థికంగా నలిగిపోతున్న 1962 సిబ్బంది

-రోజురోజుకు కుటుంబ పోషణ భారం

-అరకొర జీతమే సమయానికి రావు

-మూగ జీవాల సేవల్లో ప్రథమం జీతాల్లో అధమం

-1962 సిబ్బందిని పట్టించుకోని ప్రభుత్వం




కల్వకుర్తి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)

1962 వారు మూగజీవాల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స అందించే నిపుణులు అలాంటి సిబ్బందికి సమయానికి జీతాలు రాక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. 2017 వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి రైతు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రశంసలు సేవ వరకే పరిమితమయ్యాయే తప్పా వారి కష్టాలను తీర్చలేకపోయాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావెట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప సిబ్బందికి జీతాలు ఇవలేని పరిస్థితి సకాలంలో వేతనాలు అందించాలని సిబ్బందికోరుకుంటున్నారు.

## వనపర్తిలో బేటి బచావో బేటి పడావో, బాలికల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు





**- డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్**

వనపర్తి టౌన్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):

మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో అవగాహన, గాంధీ నగర్ లోని ప్రాథమిక ఆసుపత్రిలో గర్భిణీలకు బాలింతలకు బాలిక యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అమ్మాయి విద్య ప్రాముఖ్యత గురించి లింగ వివక్షత రూపుమాపుట గురించి విద్యార్థులకు ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో డ్రాప్ ఓటు రేట్ ను తగ్గించడం ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని వివరించారు. గాంధీ నగర్ లోని ప్రాథమిక ఆసుపత్రిలో గర్భిణీలకు బాలింతలకు బాలిక యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి చిన్నపిల్లలకు ఉన్నటువంటి సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ గురించి వారికి తెలియజేయడం జరిగింది. గర్భస్థ శిశువు ఆడ, మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరమని అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు స్వీప్ ఆక్టివిటీలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది. సందేహాలు ఉన్నట్లయితే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువత వారి యొక్క పేరును నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధమని తెలియజేశారు. దాని ద్వారా మంచి వ్యక్తులని ఎన్నుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జనరల్ స్పెషలిస్ట్ సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ల్ లిటరసీ సుమ, కళాశాల ప్రిన్సిపల్, ప్రాథమిక ఆసుపత్రి నుండి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మాగనూరు పాఠశాలను సందర్శించిన రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్27:**

నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పి ఉన్నత పాఠశాలను బుధవారం రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి ఐ ఏ ఎస్.,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐఏఎస్ తో కలిసి సందర్శించారు.పాఠశాలలో ఈ నెల 26న (మంగళవారం) చోటు చేసుకున్న కలుషిత ఆహారం ఘటన తాలూకు విచారణ చేసేందుకు వచ్చిన ఆయన కలెక్టర్ తో కలిసి పాఠశాలలో నిలువ ఉంచిన బియ్యం స్టాకును, వంటగదిని, పరిసరాలను, వంటకు ఉపయోగించే సరుకులను పరిశీ లించారు. అలాగే మిషన్ భగీరథ అధికారులు పరీక్షించిన పాఠశాల లో విద్యార్థులు తాగే నీటిని నమూనాలను వారు పరిశీలి ంచారు. బుధవారం మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని పెడుతున్నారా లేదా అని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. వంటకు ఉపయోగించే బియ్యాన్ని, పప్పు, ఉప్పు, కారం, పసుపు నూనె ను చూశారు. అలాగే అక్కడ మధ్యాహ్నం భోజనానికి వండుతున్న అన్నం,పాలకూరను పరిశీలించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరానికి వెళ్లిన ఆయన విద్యార్థులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి సాధారణ పరీక్షలు చేస్తున్నారని, విద్యార్థుల రుగ్మతలను బట్టి అవసరమైతే రక్త పరీక్షలు చేస్తారని ఆమె తెలిపారు. పాఠశాలకు ఏ ఏ గ్రామాల నుంచి విద్యార్థులు వస్తారని? వసతి గృహాల నుంచి కూడా వస్తారా అని ఆయన ప్రశ్నించగా, పాఠశాలకు చుట్టూ పక్కల గ్రామాలతో పాటు మాగనూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు, స్థానికంగా ఉన్న ఎస్సి బాలుర వసతి గృహం విద్యార్థులు కూడా వస్తారని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం వెంకట నరసింహారెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం తో కలిసి పాఠశాల హెచ్ ఎం గదిలో పాఠశాల ఉపాధ్యాయులు,వంట ఏజెన్సీ నిర్వాహకులు, గ్రామ మహిళా సమైక్య సభ్యులు, పదో తరగతి విద్యార్థులతో వేర్వేరుగా మంగళ వారం నాడు జరిగిన ఘటన తాలూకు విచారణ నిర్వహించారు.మంగళ వారం నాడు జరిగిన ఘటన గురించి ఆరా తీశారు. వరుసగా ఇదే పాఠశాల లో ఎందుకు ఇలాంటి ఘటన చోటు చేసుకుంటుందని వారిని ప్రశ్నించారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన వారిని కోరారు. మంగళవారం మధ్యాహ్నం భోజనాన్ని ఎవరు పరిశిలిం చారని ఉపాధ్యాయులను అడిగారు. వంటకు ఉపయోగించే సరుకులు పాత స్టాక్ ఉన్నాయా ? అని, అలాగే బియ్యం,పప్పు ఉప్పు కారం పసుపు నూనె పాత స్టాక్ ఏమైనా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. అయితే మంగళ వారం అన్ని చూసిన తర్వాతే మధ్యాహ్న భోజనం వండిం చామనీ,తాము తిన్న తర్వాత విద్యార్థులకు వడ్డించామని ఉపాధ్యాయులు తెలిపారు. మరి పాఠశాలలో 400 మంది విద్యార్థులు భోజనం చేయగా కొంతమంది కే ఎందుకు అస్వస్థతకు గురయ్యా రనీ ఆయన అడిగారు. అన్ని బాగానే ఉన్నాయని, మరి తరచు ఇలాంటి ఘటన ఎందుకు చోటు చేసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. ఇకపై పాఠశాలలో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా పాఠశాల ఉపాధ్యాయులు రొటేషన్ పద్ధతిన రోజూ నాణ్యత ప్రమాణాలు కలిగిన వంట సామగ్రిని మధ్యాహ్న భోజనానికి వినియోగించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఉపాధ్యాయులతోపాటు పాఠశాలలో చదివే పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో కమిటీ వేయాలని సూచించారు. రోజూ వారీగా ఆ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు కలిసి మధ్యాహ్నం భోజన వంటకు ముందు,వంట చేసిన తర్వాత బోజనాన్ని పరిశీలించి తిన్న తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఆయన తెలిపారు. మంగళ వారం కొందరు విద్యార్థులు స్వల్ప జ్వరంతో ఉన్నట్లు తెలిసిందని, ఒకరిద్దరు విద్యార్థులు పచ్చి కంది కాయ కూడా తిని వచ్చినట్లు విద్యార్థులతో మాట్లాడే సమయంలో తెలియ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఏది ఏమైనా ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా పాఠశాల ఉపాధ్యాయులు రొటేషన్ పద్ధతిలో రోజూ నాణ్యత ప్రమాణాలు కలిగిన వంట సామగ్రిని మధ్యాహ్న భోజనానికి వినియోగించే లా వంట ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడాలని చెప్పారు. వంటకు ముందు, తర్వాత పరిశీలించి,వండిన తర్వాత ఉపాధ్యాయులు, విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీ సభ్యులు తిన్న తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఆయన సూచించారు.

# గురువారంనాడు చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గద్వాల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 27:**

గురువారం రోజున గద్వాల్ జిల్లా కేంద్రములో కలెక్టర్ రేట్ ముట్టడిని విజయవంతం చేయాలి.గద్వాల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల ఎనిమిది నెలల జీతాలు పెండింగ్ లో ఉండగా ఏమాత్రం ప్రభుత్వం పట్టించు కోవడంలేదని అందుకే.ఐ.ఎఫ్.టి.యు. కార్మిక సంఘం జిల్లా కోశాధికారి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులంతా కూడా కలెక్టరేట్ ముట్టడి చేయాలని మాట్లాడడం మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ ఐ.ఎఫ్. టి.యు.అనుబంధం గద్వాల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1000 మంది కార్మికుల జీతాలు 5,నుంచి 8 నెలల వరకు జీతాలు పెండింగ్లో ఉండడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ సంక్షేమాలు కార్యక్రమాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నది గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చే జీతం 9500 మాత్రమే ఇంత తక్కువ వేతనంతో ప్రభుత్వం పనిచేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిందిగ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులను పర్మినెంట్ చేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న సామా జిక ఆర్థిక కులగన సర్వేలో గ్రామ పంచాయతీ వర్కర్స్ గ్రామాలకు వస్తున్న అధి కారులకు నిత్యం అందు బాటులో ఉంటూ అన్ని రకాలు గా సహాయ సహ కారాలు అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు ఈ విధంగా సహాయం చేస్తున్న కార్మికులను ఏ మాత్రం జీతాలు ఇవ్వకుండా ఉంటే వాళ్ళు ఏ విధంగా జీవనం కొనసాగించాలి కుటుంబ పోషణకు భారం అవుతున్నది కాబట్టి ప్రభుత్వం కార్మికులను గుర్తించి వెంటనే జీతాలు చెల్లించాలని కార్తీక్ డిమాండ్ చేయడం జరిగింది.




## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి**



**కల్వకుర్తి నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి రైతు మద్దతు ధర దొడ్డు రకాలు 2320 సన్న రకాలకు 500 రూపాయల బోనస్ పొందాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. వైస్ చైర్మన్ శ్యామ్, రైతులు శ్రీను, కొండల్, సుల్తాన్, ఈశ్వర్ రెడ్డి, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ధాత్రి పూజ



**నాగర్ కర్నూల్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక మాసం ధాత్రి పూజ, వన భోజనాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమానికి నాగర్కర్నూల్ జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ వాసవి క్లబ్ వనిత, అధ్యక్షులు కందూరి లక్ష్మీ లక్ష్మణ స్వామి, కార్యదర్శి సంబు అపర్ణ శ్రీను ట్రెజరర్ నామ అర్చన రాము పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో యువతరం ఓట్లు,ప్రగతికి మెట్లు కార్యక్రమం

**కల్వకుర్తి నవంబర్ 27 ( ప్రజా జ్యోతి ):**

నేడు కల్వకుర్తి మండల పరిధిలో డి ఆర్ డి ఓ పి డి చిన్న ఓబులేష్ అధ్యక్షతన యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎంపీడీఓ వెంకట్ రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం స్థానిక ఆర్డిఓ,తహసిల్దార్,ఎండిఓ, ఎంఈఓ,ల ఆధ్వర్యంలో యువతరం ఓటర్లకు అవగాహన కల్పించడం కోసం కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాల నుండి 2k రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పౌల్ట్రీ రంగం అభివృద్ధి చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




**నాగర్ కర్నూల్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)**

హైదరాబాద్ లోని హైటెక్స్ లో బుధవారం 16వ ఎడిషన్ పౌల్ట్రీ ఎక్స్పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీ డైరెక్టర్లతో పౌల్ట్రీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని పౌల్ట్రీ రంగంలో వస్తున్న మార్పులు అందుకు అనుగుణంగా రైతులు అనుసరించాల్సిన పద్ధతులు పౌల్ట్రీ రంగాన్ని ఏ విధంగా లాభాల బాటలో నడిపించాలి అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.

## మృతుని కుటుంబానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి నవంబర్ 27 ( ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ గత 4రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ బుధవారం శేఖర్ కుటుంబాన్ని పరామ ర్శించారు. అనంతరం తనవంతుగా అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,నాయకులు సైదులు,శేఖర్ షాకీర్, నాని యాదవ్, సత్యం రామకృష్ణ, శివ, అంజి, శ్రీనివాస్, అల్లాజీ, తదితరులు పాల్గొన్నారు..

## సమావేశంలో మాట్లాడుతున్న ఏవో కమల్ కుమార్

**నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నేటి నుంచి అమిస్తాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడు రోజులపాటు రైతు సదస్సును తిమ్మాజీపేట మండల రైతన్నలు సద్వినియోగంచేసుకోవాలని ఏవో కమల్ కుమార్ అన్నారు. బుధవారం రోజు మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు రైతు సదస్సు లో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల వారిగా స్టాల్స్ ప్రదర్శన ఉంటుందని అదేవిధంగా ఎలక్ట్రికల్ ట్రాక్టర్లు, డ్రోన్లు మరియు వివిధ రకముల వంగడాల ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న రైతన్నలు మండల కేంద్రం నుండి రైతన్నలకు బస్సు సౌకర్యం కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఏవో కమల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయికుమార్,అబ్దుల్లా,శివ కుమార్, సాహిత, నజ్మీన్ బేగం, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్యాలను మరవకుండా నిరంతరం సాధనతో విజేతలు కావాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల నవంబర్ 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**



విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ,సామాజిక సేవ కలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల జిల్లాలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 77వ, ఎన్ సి సి వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ హాజరయ్యారు. ఎన్ సి సి విద్యార్థుల కవాతు,గౌరవ వందనంతో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,ఇంచార్జ్ విద్య శాఖ అధికారి కాంతమ్మకు ఘన స్వాగతం పలికి అతిథులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనే అత్యధిక విద్యార్థిని విద్యార్థులలు కలిగిన పాఠశాల అని, ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ఎన్ సి సి యూనిట్లు ప్రారంభించు కోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు అయ్యేలా తయారు చేయడానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ఎన్ సి సి విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని చదువుతో పాటు చక్కటి క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్ సి సి ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశం దేశ రక్షణలో భాగంగా త్రివిధ దళాలకు అనుబంధంగా పాఠశాల స్థాయిలో యూనిట్లను ఏర్పాటు చేసి వారికి కర్తవ్యం, ఐక్యమత్యం, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్ది దేశ సంఘటిత శక్తులలో ఒకటిగా ఉండటానికి కృషి చేయాలని, యుద్ధ సమయాలలో రెండవ రక్షణ శ్రేణిగా సేవలు అందించడం మరియు వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మీరు కూడా జీవితంలో ఉత్తమ పౌరులుగా తయారై సమాజా భివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. మీ లక్ష్యాలను మరవకుండా నిరంతరం సాధనతో విజేతలు కావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఇంటర్ డిగ్రీ కాలేజీలలో కూడా ఎన్ సి సి యూనిట్లను ప్రారంభించాలని విద్యార్థులందరూ అందులో పాల్గొనేటట్లు చూడాలని ఆయన అన్నారు. మీకు భవిష్యత్ లో ఎన్ సి సి కోట కింద ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మరుగుదొడ్లకు గాను లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసయ్య,సి టీ ఓ రాముడు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు,పూర్వపు ఎన్ సి సి ఆఫీసర్లు, సెక్యూరిటీ ఆఫీసర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి ఉపాధ్యాయినుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ**

**కల్వకుర్తి, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి ) :**




అనాధ పాక్షిక అనాధ పేద బాలికలకు కెజిబివిలలో ఆవాస విధానంలో నాణ్యమైన బోధన అందజేస్తు మంచి ఫలితాలను సాధిస్తున్న ఉపాధ్యాయినులకు ప్రత్యేకాధి కారులకు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి కనీస మూలవేతనం, బేసిక్ పే అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బేసిక్ పే అమలు చేయాలనే డిమాండ్ తో బుధవారం చేపట్టిన దశలవారీ పోరాటంలో భాగంగా నవంబర్ 27,28 తేదీల్లో భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో భాగంగా కల్వకుర్తి కెజిబివి లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ మాట్లాడుతూ కెజిబివి సిబ్బంది కి కనీస మూల వేతనం, బేసిక్ పే అమలు చేయాలని, వారిని క్రమబద్ధీకరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కెజిబివి సిబ్బందికి పిఆర్సీ సిఫార్సుల మేరకు ప్రతీ సంవత్సరం వేయి రూపాయల ఇంక్రిమెంట్ చెల్లించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని హాస్టల్ నిర్వహణకు వార్డెన్లు కేర్ టేకర్ లను నియమించి ఉపాధ్యాయులను బోధనేతర విధులనుండి మినహాయించాలని రెగ్యులర్ ఉపాధ్యాయినుల మాదిరిగానే సాధారణ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎ.పి. మల్లయ్య, కల్వకుర్తి, ఊర్కొండ కెజిబివి ఎస్వోలు, సిఆర్టీలు, పిజి, సిఆర్టీ లు ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి గోప నూతన కార్యవర్గం ఎన్నిక

**కల్వకుర్తి నవంబర్ 27 ( ప్రజా జ్యోతి):**



కల్వకుర్తి డివిజన్ గౌడ అఫీషియల్స్,ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప)నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షుడు ఎల్లయ్యగౌడ్ అధ్యక్షతన బుధవారం కల్వకుర్తి పట్టణంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శేఖర్ గౌడ్, అధ్యక్షుడిగా నారాయణగౌడ్, ప్రధానకార్యదర్శిగా కృష్ణగౌడ్, కోశాధికారిగా కృష్ణయ్యగౌడ్, ముఖ్య సలహాదారులుగా బాలస్వామిగౌడ్,సాంబయ్య గౌడ్,మహిళా ప్రతినిధిగా గీత,లతో పాటు 30 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రధానకార్యదర్శి కృష్ణగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు మాట్లాడుతూ కల్వకుర్తి డివిజన్ లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల్లో సేవలు అందిస్తున్న గౌడ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదానందంగౌడ్, వెంకట్ గౌడ,వెంకటయ్యగౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్**

**నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



బాల్య వివాలను ప్రోత్సహించిన నిర్వహించిన చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు కోనేరు స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ముక్త్ భారత్ వివాహాల నిర్మూలన సమావేశాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహం లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు హాజరై ప్రసంగిస్తూ బాల్యవివాహాల నిరోధక చట్టం 1929 బ్రిటిష్ కాలంలో అమల్లోకి వచ్చింది ఈ చట్టంలో అనేక మార్పులు చేసిన కేంద్రం బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 లో తీసుకురావడం జరిగింది ఈ చట్టం ప్రకారం బాల్యవివాహాలు చేయడం పూర్తిగా నిషేధం ఈ చట్టం ప్రకారం వివాహ వయస్సు పురుషునికి 21 స్త్రీలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలి మైనర్లను వివాహం చేసుకుంటే లక్ష చేసుకుంటే లక్ష రూపాయలు జరిమానా రెండేళ్ల జైలు శిక్ష రెండు విధించే అవకాశం ఉంది బాల్య వివాహాలను ఎవరైనా ప్రోత్సహించిన కుదిర్చిన చేసిన తల్లిదండ్రులు శిక్షార్హులే వివాహాలు జరిగిన తర్వాత తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి సూచించారు. అదేవిధంగా జి సబిత మాట్లాడుతూ చిన్నారులు తమ చదువులపై దృష్టి పెట్టి మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థితిలో స్థిరపడాలని అన్నారు స్త్రీ పురుషులు యుక్త వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేసుకోవాలి చిన్న వయసులో వివాహం చేసుకున్నట్లయితే మానసిక శారీరక పరిపక్వత ఏర్పడదు దీని ద్వారా పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యవంతులుగా ఉండరు ఎవరైనా మాకు తెలిసిన తెలిసిన వాళ్లు మీ చుట్టుపక్కల ప్రాంతాల వారు యుక్త వయస్సు రానివారికి వివాహం జరిపినట్లయితే ఆ సమాచారాన్ని 10 98 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించడం ద్వారా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు ఆడపిల్లలు ఎవరైనా ఆపద సమయంలో ఉన్నప్పుడు 100 కు డయల్ చేయాలి ఇట్టి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ లలిత కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆంజనేయులు, సఖి సెంటరు ఇన్చార్జి సునీత ఉపాధ్యాయులు పిల్లలు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు పౌష్టిక భోజనం అందించాలి

**-సిబ్బంది అందుబాటులో ఉంటూ విద్యార్థులకు భరోసా ఇవ్వాలి**

**-వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి ఆర్డిఓ కే. మాధవి**

**నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



విద్యార్థులకు సిబ్బంది అందుబాటులో ఉంటూ నాణ్యమైన పౌష్టిక భోజనం అందించాలని సంబంధిత అధికారులకు ఆర్డిఓ మాధవి ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిలో ఒకరిని సస్పెండ్ చేసినట్టు, ఒక వార్డెన్ కు షోకేస్ నోటీస్ ఇచ్చినట్లు అచ్చంపేట ఆర్డిఓ కే. మాధవి పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని ఎస్సీ, ఎస్టి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, హాస్టల్లో ఉన్న వసతుల గురించి విద్యార్థులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండునట్లు వసతి గృహ సంక్షేమాధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ విద్యార్థుల సంక్షేమానికి తోడ్పాటు అందించాలని అచ్చంపేట ఆర్డీవో కే. మాధవి అన్నారు. విద్యార్థులకు అందించే పప్పు దినుసులు, బియ్యం, వంట సామాగ్రితోపాటు, కూరగాయలు ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా, ఎక్స్పైరీ డేట్ లను తనిఖీ చేస్తూ నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలని, రోజువారి మెను చార్టను అమలు చేయాలని అన్నారు. సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉంటూ దగ్గర ఉండి విద్యార్థుల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తుండాలని, పరిసరాలను, బాత్రూంలను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సిబ్బంది హాస్టల్లోనే బసచేస్తూ విద్యార్థులకు భరోసా ఇవ్వాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తహసిల్దార్ జి. చంద్రశేఖర్, ఆర్డీవో కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ కే. కేశవ్ తదితరులు పాల్గొన్నారు

# రవాణా కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**-ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి శివశంకర్**

**నాగర్ కర్నూల్, నవంబర్ 27(ప్రజా జ్యోతి)**




ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కుమ్మెర ఆటో స్టాండ్ నుంచి పాత కలెక్టర్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్ కార్మికులు ఆటో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మారేడు శివ శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆటోమోటా రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని ఆటో డ్రైవర్లకు నెలకు 12,000 ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆటో కార్మికులను ఆదుకొని ఆటో డ్రైవర్ కుటుంబాలు ఆత్మహత్య చేసుకోకుండా చూసుకోవాలని మహిళలకు ఉచిత ప్రయాణం వ్యతిరేకం కాదని మా పొట్ట కొట్టడం కూడా సరైన పద్ధతి కానందున ఆటో కార్మికులకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్ల ద్వారా ఆటోలు ప్రభుత్వమే కొనిచ్చి రూపాయలు పన్నెండు వేలు ఇచ్చి ఆటో కార్ డ్రైవర్ కార్మికుల కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చినపాక శ్రీనివాసులు,ఎండి రజాక్,నాగేంద్ర గౌడ్, బాలస్వామి, శివ, కుమార్,కురుమూర్తి,బాలపీరు కార్మికులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ పాఠశాలనుఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ మహిపాల్



**కొల్చారం (ప్రజాజ్యోతి )**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ వసతి గృహాలను వసతులను పరిశీలించడంలో భాగంగా ఆర్డిఓ మైపాల్ కొల్చారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు . వండిన ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల లోని డోర్లు బాగా లేనందున వాటికి మరమ్మత్తులు చేపట్టాలని ప్రిన్సిపల్ సత్య వతికి సూచించారు. పాఠశాల ఆవరణ లోనికి కుక్కలు రావడంతో వాటిని రాకుండా ఏర్పాటు చేయాలని పాఠశాలలో స్వల్ప మరమ్మత్తులు మినహా అన్ని బాగు న్నాయని అన్నారు. అనంతరం డాటా ఎంట్రీ ని పరిశీలించి పొరపాటు లేకుండా నమోదు చేయాలనీ ఆదేశించారు.కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## షెడ్ నిర్మాణం కోసం శివాలయం ఆవరణలో భూమి పూజ





**కొల్చారం ప్రజాజ్యోతి నవంబర్ 27 :**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో షెడ్డు నిర్మాణం కోసం కొల్చారం శివాలయం కమిటీ యువకులు బుధవారం ఉదయం కోలాచల శ్రీనివాస శర్మ పంతులు చే భూమి పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు, దసరా దేవి నవరాత్రి ఉత్సవాలకు, సామూహిక సత్యనారాయణ వ్రతాలకు, అన్నదాన కార్యక్రమాలకు, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆరు బయట నిర్వహించడం ఇబ్బంది కరంగా మారిందని శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు దాతల సహకారం తో షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి, బొజ్జ వెంకటరమణ, ముత్యం రఘు, నింగోళ్ల చెన్నయ్య, ఆకుల సిద్ధిరాములు, పెద్దాపురం అశోక్, చింతల రామానుజమ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు

-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

-విజేతలకు మెడల్స్ అందజేత



**మెదక్ (ప్రజాజ్యోతి ), 27 నవంబర్ 2024 :**

ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవం మెదక్ జిల్లా అని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రం పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో 68వ ఇంటర్ డిస్ట్రిక్ తెలంగాణ షటిల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ అండర్ – 14 బాల, బాలికల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన విజేతలకు అదనపు కలెక్టర్ మంచు నగేష్ మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో క్రీడలపై ఆసక్తి చూపించి ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. పోటీలో విజేతలు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొను న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా డిఆర్ఓగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

-జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఆర్ఓ



**మెదక్ (ప్రజాజ్యోతి ), 27 నవంబర్, 2024**

బుధవారం మెదక్ జిల్లా డిఆర్ఓగా నియామకమైన భుజంగరావు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డిఆర్ఓగా ప్రభుత్వం నియమించింది అని తెలిపారు. రెవిన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓకి సంబంధిత అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్

**నారాయణఖేడ్ 27నవంబర్ ప్రజాజ్యోతి:**

నారాయణఖేడ్ మండల్ చప్టా కే గ్రామానికి చెందిన రాములు చారి నూతన గృహప్రవేశం మరియు మనవళ్ల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ బస్వారాజ్, నారాయణ రెడ్డి, కృష్ణా తదితరులు కలరు.

# త్వరలోనే మిడ్జిల్ కు మంజూరు కానున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల

-పరిశీలించిన అధికారులు పాలమూరులో జరిగే బహిరంగ సభలో ప్రకటించనున్న సీఎం రేవంత్ రెడ్డి

-హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

**జడ్చర్ల నవంబర్ 27 (ప్రజా జ్యోతి)**



నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడ నున్నది.ఇందుకోసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేసిన కృషి ఫలించనున్నది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మిడ్జిల్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించి అధికారులు బుధవారం "ఫీజబుల్టి" సర్టిఫికెట్ ఇచ్చేందుకు అవసరమైన వివవరాలు సేకరించారు. కళాశాల ఏర్పాటులో తీసుకోవల్సిన చర్యలతో పాటు అందుబా టులో ఉన్న ప్రభుత్వ భవనాలు తదితర అంశాలపై స్థానిక విద్యాశా ఖ అధికారులతో పూర్తి వివరాలు సేకరించారు. విద్యార్థుల లభ్యత, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఇంటర్ కళాశాలల వివరాలు,విద్యార్థుల సంఖ్య జిల్లా ఇంటర్ బోర్డ్ ఉన్నతాధికారుల తో మాట్లాడారు. ఇది కాక భవన నిర్మాణానికి కావల సిన స్థలం కొరకు ప్రభుత్వ అధికారు లు స్థానికులతో అరా తీశారు. ఇదే విషయమై అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాల ఏర్పా టుకు అవసరమైన అన్ని రకాల ఫీజబుల్టి ఉన్నదని అధికారులు ఆఫ్ ద రికార్డ్ గా చెప్పారు. దీంతో ఈ నెలలో మహబూబ్ నగర్ లో జరిగే రైతు సభలో సీఎం ప్రకటన చేయనున్నట్లు సమాచారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కోసం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన విజ్ఞాపన మేరకు సానుకూలంగ స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి మిడ్జిల్ మండల ప్రజలు విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు విద్యాభి మానులు కృతజ్ఞతలు తెలుపుతు న్నారు.వివరాలు సేకరించిన వారిలో కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణి,వైస్ ప్రిన్సిపాల్ వాణి,ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ తీర్పతయ్య , స్థానిక కాంగ్రెస్ నాయకులు మిడ్జిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి , మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య ,మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ గౌస్,జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్,మండల నాయకులు రాముగౌడ్ , శివ,రమేష్,జహంగీర్,ఎడ్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## సమయ పాలన పాటించని విద్యుత్ శాఖ అధికారులు ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

-విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది హుందాగా వ్యవహరించాలి

**నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 24 గంటల విద్యుత్తు సరఫరా అందించిన గత ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం లో కూడా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంది. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మాట ఇచ్చిన రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది విద్యుత్ అధికారులు సిబ్బంది తీరు చూస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని విద్యుత్ శాఖ సిబ్బంది హుందాగా వ్యవహరించాలని బుధవారం తిమ్మాజిపేట మండలానికి చెందిన కొందరు దుకాణదారులు వ్యాపారస్తులు,మీసేవ,ఆన్ లైన్ సెంటర్,జిరాక్స్ సెంటర్ నిర్వాహుకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఒక్క నెల బిల్లు బకాయి ఉంటే రెండవ నెలలో ఎవరికి చెప్పకుండా రాత్రివేళ లో వచ్చి మీటర్ డిస్ కనెక్ట్ చేసి వెళ్తున్నారు అదేవిధంగా ఉదయానికి లేచి చూస్తే కరెంటు లేకుండా పోతుంది విద్యుత్ కార్యాలయానికి వెళ్లి చూసేసరికి అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా తీరును ఆందోళన కలిగిస్తున్నాయి. కనీసం ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారుల సిబ్బంది తీరు ప్రజలకు దుకాణదారుల వ్యాపారస్తుల పై హుందాగా వ్యవహరించి విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి అదేవిధంగా ప్రజా ప్రతినిధులకు మంచి పేరు ప్రతిష్ట తేవడానికి కృషి చేయాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా హుందాగా వ్యవహరించాలని పలువురు మండల నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

# సభను విజయవంతం చేద్దాం

-కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

**పాపన్నపేట,నవంబర్ 27(ప్రజాజ్యోతి):**




ఈనెల 29,30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులు,రైతులకు పిలుపు నిచ్చారు.బుధవారం కొత్తపల్లి సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ,రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు.సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్ లోనే రూ.72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ,అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. గత యాసంగిలో రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకుందన్నారు.డిసెంబర్ లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు.రాబోయే ఉగాది నుంచి రేషన్ దుకాణంలో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సభకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కిసాన్ సెల్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా,మండల కిసాన్ సెల్ అధ్యక్షడు శ్రీకాంత్ రెడ్డి,మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్, వెంకటేశ్వర రెడ్డి, రమేష్ గౌడ్, సందీప్, ముజీభ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో పల్లె పల్లెకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు

**-తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు**
**-మెదక్ జిల్లా రామాయం పేట్, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్ర**

మెదక్ ప్రజాజ్యోతి : 27 నవంబర్, 2024



బుధవారం మెదక్ జిల్లా రామాయం పేట్, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్ర చేరుకోవడం జరిగింది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు టీం లీడర్ సిద్దులు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలం గాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు నిర్వహించి మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించి, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దిందని అన్నారు. దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం అందించే ఇంత మంచి సంక్షేమ పథకాలను ప్రజలంతా కూడా ఆదరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు, కారంగుల మాధవి ,శివాళ్ల కృష్ణ, జింక దేవదాసు, సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య . టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్ ను విజయవంతం చేయాలి

**-వైజ్ఞానిక ప్రదర్శన విజయ వంతం అగుటకు 16 కమిటీలను ఏర్పాటు**
**-36 ప్రాజెక్ట్స్ పాల్గొనే విధంగా చర్యలు**
**-జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ**

మెదక్ (ప్రజాజ్యోతి ) 27 నవంబర్, 2024 :



మెదక్ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మేళ వెస్లీ ఉన్నత పాఠశాల లో నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తెలిపారు. బుధవారం నవంబర్ 29, న స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించ బోయే జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాట్లను జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించు వెస్లీ పాఠశాలను పరిశీలించడం జరిగిందని , ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు 16 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రధాన అంశము సుస్థిర భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతిక (ఉప అంశాలు)లి: ఎగ్ బీట్ చేయడం జరుగుతుందన్నారు,( ఆహారం ,ఆరోగ్యం – పరిశుభ్రత). (రవాణా కమ్యూనికేషన్) (సహజ వ్యవసాయం )(విపత్తుల నిర్వహణ) (గణిత నమూనాలు – గణన ఆలోచన)(వ్యర్థాల నిర్వహణ) .(వనరుల నిర్వహణ)పైన తెలిపిన ఉప అంశాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలలో పాల్గొన వచ్చును.అని తెలిపారు.టీచర్ ఎక్జిబిట్స్ నందు నూతన ఆవిష్కరణలతో కూడిన బోధనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. అని అన్నారు.బి .ఎడ్ -.డి .ఎడ్ ట్రయినీ విద్యార్థులు కూడా నూతన ఆవిష్కరణలతో కూడిన బోధనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. తెలిపారువన్ డే సెమినార్ ప్రదర్శనలో విద్యార్థులకు మిల్లెట్స్ ఫర్ సుస్తైనబై ఫ్యూచర్ అండ్ హెల్త్ అను అంశం తో సెమినార్ నిర్వహించబడుతుంది. అని అన్నారు.ఒక్కొక్క ఉప అంశం లో జూనియర్(6,7 – 8 వ తరగతులు) మరియు సీనియర్(9 – 10 వ తరగతులు) జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన (2023-24)అదే విదంగా (2023-24) లో ఎంపిక కాబడిన 36 ఇన్స్పైర్ (ప్రాజెక్ట్స్) మంది విద్యార్థులు ఇందులో పాల్గొంటారు. అని వివరించారు.కావున వారి యొక్క సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్ మరియు గైడ్ టీచర్ ప్రతి విద్యార్థి జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన (2023-24) లో ఎంపికైనా 36 ప్రాజెక్ట్స్ పాల్గొనే విదంగా చూడగలరు. వైజ్ఞానిక ప్రదర్శన విజయ వంతం చేయాలని తెలిపారు.ఈ పర్యటనలో డీఈఓ వెంట జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన షాంగర్ డెకార్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ

ముషీరాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :

SHANGAR
DECOR LTD
pioneering creativity

ఈనెల 8న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైన షాంగర్ డెకార్ లిమిటెడ్ రూ.49.35 కోట్ల రైట్స్ ఇష్యూ-24 డిసెంబర్ 6న ముగుస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, ఇష్యూ ఖర్చులు, సాధారణ కార్పొరేట్ తదితరాలకు వినియోగించ నున్నట్లు చెప్పారు. ఈనెల 21న ఒక్కో షేరు క్లోజింగ్ ధర రూ.10.08 ఉండగా, కంపెనీ రైట్స్ ఇష్యూను రూ.5.76కు అందిస్తున్నారు. రైట్స్ ఇష్యూ డిసెంబర్ 6తో ముగుస్తుందన్నారు. ఆన్-మార్కెట్ హక్కుల ఉపసంహరణకు ఈనెల 29 చివరి తేదీ అన్నారు. కంపెనీ ఇష్యూలో పాల్గొనడానికి పెట్టుబడిదారులు మార్కెట్ నుంచి రైట్స్ ఎంటైటిల్‌మెంట్స్‌ను కూడా కొనుగోలు చేయవచ్చన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన ఎ స్రవంతి



కుత్బుల్లాపూర్ నవంబర్ 27(ప్రజా జ్యోతి ):

సూరారం 129 డివిజన్ పరిధి షాపూర్ నగర్ నివాసి ఎ.స్రవంతి బీజేపీ జిల్లా ఇంఛార్జి అధ్యక్షులు డా"ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వం తీసుకొని బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. సూరారం డివిజన్ లో వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించి బీజేపీ జెండా ఎగురవేయాలని కష్టపడి పనిచేసి పార్టీ కి మంచి పేరు తేవాలని కోరారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి ఆరకాల సుధా, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కేశవ్ యాదవ్, మరియు బిజెపి డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన-విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



ఇబ్రహీంపట్నం,నవంబర్ 27 (ప్రజాజ్యోతి):

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి బుధవారం మధ్యాహ్నం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో సమస్యలు వచ్చాయని ఈ నేపథ్యంలోనే పాఠశాలను అకస్మికంగా సందర్శించామని తెలిపారు.భోజన పథకం మెనూ అమలు పై వర్కర్స్ ను మరియు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.పేమెంట్స్ మరియు హెడ్ కాస్ట్ ల సమస్యలు ఉన్నాయని అవి ప్రభుత్వానికి తెలియజేసి వెంటనే సరి చేసేలా చూస్తామన్నారు.అంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ సుశీందర్ రావు,ఎంఈఓ హీర్య నాయక్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన జిందాల్ వరల్డ్ వైడ్ లిమిటెడ్

JINDAL WORLDWIDE LIMITED

ఘట్కేసర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) : అహ్మదాబాద్‌కు చెందిన జిందాల్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ ప్రపంచంలోనే అతిపెద్ద డెనిమ్ ఫ్యాబ్రిక్ తయారీదారుల్లో ఒకటైన సంస్థ 30 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసిక అర్ధ సం.నికి సంబంధించి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 30 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో, ఆపరేషన్ల ద్వారా ఆదాయం 45.70 శాతం వృద్ధి చెంది రూ.5708 మిలియన్‌కు చేరుకుంది. ఫినిష్డ్ ఫ్యాబ్రిక్‌కు గల దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పెరుగుతున్న డిమాండ్ ఈ వృద్ధికి ప్రాముఖ్య కారణం. ఏబిటా 38.30 శాతం వృద్ధి చెంది రూ.484 మిలియన్‌కు చేరుకుంది. ఆపరేషనల్ లాభదాయ కతలో మెరుగుదలను చూపింది. పిఏటి 35.2 శాతం వృద్ధి చెంది, గత ఏడాది క్యూ2 ఎఫ్-24 లో రూ.128 మిలియన్‌గా ఉండగా ఈ ఏడాది క్యూ2ఎఫ్-25లో రూ.173 మిలియన్‌కు చేరింది. సెప్టెంబర్ 30తో ముగిసిన అర్ధ సంవత్స రానికి, ఆపరేషన్ల ద్వారా ఆదాయం 31.9 శాతం వృద్ధితో రూ.10,582 మిలియన్‌గా ఉంది. ఏబిటా 23.2 శాతం వృద్ధి చెంది రూ.950 మిలియన్‌గా ఉంది. పిఏటి 34.1 శాతం వృద్ధి చెంది రూ.354 మిలియన్‌గా ఉంది.

## చారిత్రాత్మక విషయాల అవగాహనకు విజ్ఞాన యాత్రలు దోహదపడతాయి



అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 27( ప్రజా జ్యోతి ) హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో (హిస్టారికల్ స్టడీ టూర్) భాగంగా కళాశాల విద్యార్థులతో కలిసి బుధవారం సాలార్జంగ్ మ్యూజియం సుసందర్శించడం జరిగింది. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సాలార్జంగ్ మ్యూజియంలో ని నిజాం కాలం నాటి చారిత్రక పనిముట్లు, వస్తువులను, అవశేషాలు, విగ్రహాలు ఆయుధాలు దుస్తులు, చిత్రలేఖనలు, ప్రతిమలు, శిల్పకళా సంపదను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేశారు. వీటితో పాటు ఫ్రాన్స్ పోర్చుగీస్ డచ్ ఇంగ్లీష్ వారి మొదలగు యూరోపియన్లు ఉపయోగించిన సామాగ్రి వస్తువులను పాలరాతి విగ్రహాలు వారు ఉపయోగించినటువంటి ఫర్నిచర్ మొదలగు వాటిని విద్యార్థులకు ప్రత్యక్షంగా నాటి వస్తువులను సాలార్జంగ్ మ్యూజియంలో ఉన్న పనిముట్లను చూయించి వారి జీవన విధానానికి సంబంధించిన అనేక విషయాలను కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రత్యక్షంగా మ్యూజియంలో సందర్శించడం ద్వారా తెలుసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ స్టడీ టూర్ మాకు ఎంతో విజ్ఞానాన్ని ఇచ్చిందని భవిష్యత్తు నిర్మాణానికి చరిత్ర అధ్యయనం పునాదికి ఉపయోగపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ పి.నాగేంద్ర, నాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్. ఇందిరా, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెనూలో క్వాలిటీ పాటించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ (ప్రజాజ్యోతి), 27 నవంబర్, 2024: వసతిగృహాల విద్యార్థులకు అందించే మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం రామాయంపేట కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల, కళాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సౌకర్యాలు,సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే తక్షణమే మార్చాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. మెనూ పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు అన్ని సంక్షేమ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సౌకర్యాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని సమావేశాల ద్వారా ఆదేశించిన మేరకు సరికొత్త మెనూ కూడా వారం రోజుల్లో అందుబాటులో ఉంటుందని ఈమెను పగడ్బందీగా అమలు చేస్తామన్నారు.జిల్లాలో 105 రెసిడెన్షియల్ స్కూల్స్ , కళాశాలలు, వసతి గృహాల్లో,897 ప్రభుత్వ పాఠ శాలల పర్యవేక్షణకు జిల్లా స్థాయి, మండల స్థాయి ,డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారుల ద్వారా పటిష్ఠ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రొఫార్మాని ప్రత్యేక అధికారులకు ఇవ్వడం జరిగిందని ఆ ప్రొఫార్మా ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాల్లో,స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత ఎగ్గు సరఫరా, వంటపాత్రలు పరిశుభ్రత వీటన్నింటిపై పటిష్ఠ పర్యవేక్షణ, అవసత్వంపై చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మండల స్థాయిలో గెజిటర్ ర్యాంకు ఉన్న జిపి ప్రత్యేక అధికారులు ద్వారా కూడా మూడు రోజుల్లో వారి పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్స్ రోగులకు భోజనం అందించే నర్సాపూర్, తూప్రాన్, మెదక్ ఆస్పత్రులను సంబంధిత ఆర్డిఓ ద్వారా పరిశీలనకు ఆదేశించడం జరిగిందన్నారు. మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి ఈ శనివారం అన్ని సంక్షేమ, రెసిడెన్షియల్, హాస్టల్స్, వంట తయారు చేసే సిబ్బందికి,, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ కు వంట ఉండే విధానం, వడ్డించే విధానం, కూరగాయల నాణ్యత, స్టోర్ రూమ్ పరిశుభ్రత, ఈ అంశాలపై వాక్ఇ వల్ కాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. పోషకాహారం సరిపడా అందించేలా చూడాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జువైనల్ పిల్లల కోసం స్టెమ్ ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్

-వృత్తి విద్యా కోర్సుల శిక్షణ, ప్రొఫెషనల్ సర్టిఫికెట్ల అందజేత




ముషీరాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) : యంగిస్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎస్ఆర్ చొరవతో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జువైనల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్, తెలంగాణ స్టేట్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్(టీ-సిగ్) సహకారంతో నగరంలో ప్రభుత్వ ప్రత్యేక గృహంలో జువైనల్ రీహాబి లిటేషన్ కోసం ప్రతిష్టాత్మకంగా స్టెమ్ ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్‌ను ప్రారంభించారు. విభిన్న కారణాలతో జువైనల్ హోమ్స్‌లో చేరిన పిల్లల ఉత్తమ భవిష్యత్ కోసం, వారికి సహకారం అందించడం కోసం ఈ వేదికను రూపొందించారు.ఇందులో స్పోర్ట్స్, థియేటర్ వంటి నిర్మాణాత్మక వినోద కార్యకలాపాలతో పాటుగా ఫోటోగ్రఫీ, ప్రొఫెషనల్ హెయిర్ కటింగ్, కౌన్సెలింగ్, హాస్పిటాలిటీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు, టెక్నాలజీ తదితర అంశాల్లో వృత్తిపరమైన శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వేడుకలో భాగంగా చిన్నారుల నైపుణ్యాలను చూసిన మహిళా, శిశు సంక్షేమ శాఖ, జువైనల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్, వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ డైరెక్టర్ ఎ.కాంతి వెస్లీ పిల్లలను, దీనికి కారణమైన యంగిస్తాన్ ఫౌండేషన్, బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్(టీ సిగ్) డైరెక్టర్ అర్చన సురేష్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ స్టాఫ్ డిప్యూటీ డైరెక్టర్ డా.మీర్జా రజా అలీ బేగ్, బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్, సెంటర్ హెడ్ అమ్జద్ ఖాన్ పటాన్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

-అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మూలి మహేష్, మంద లింగం



యాచారం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహా, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూలి మహేష్, ఉపాధ్యక్షుడిగా మందలింగం, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి కొండల్, కార్యదర్శిగా కొమ్ము విక్రమ్, అధికార ప్రతినిధిగా మస్కు యాదయ్య, సహాయ కార్యదర్శిగా మస్కు శ్రీనివాస్ తోపాటు ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారంతా మండల, జిల్లా నాయకులతో కలిసి పని చేస్తూనే గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ మరింత పటిష్టం అయ్యేలా కృషి చేయాలని పాల్గొన్న నాయకులు అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి మీది కృష్ణ, నాయకులు చింతల్ల సాయిలు, బోడ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్ ప్రారంభించిన అల్లానా గ్రూప్

ముషీరాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :

150 సం.లకు పైగా వారసత్వంతో వ్యవసాయ ఉత్పత్తులలో ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన అల్లానా గ్రూప్ నేడు పౌల్ట్రీ ఇండియా-24లో ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్ ను ప్రారంభించినట్లు డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ, ఎక్స్ పర్ట్ వాల్యూ చెయిన్ డా.చిత్తరంజన్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక ప్రయత్నాన్ని అభివృద్ధి చెందుతున్న పౌల్ట్రీ రంగంలోకి గ్రూప్ యొక్క విస్తరణను సూచిస్తుందన్నారు. పూర్తిగా ఏకీకృతం చేయబడిన కార్యకలాపాలు, ఆధునిక ప్రాసెసింగ్ సాంకేతికతల ద్వారా పౌల్ట్రీ ఉత్పత్తి మరియు వినియోగంలో విప్లవాన్ని తీసుకొనిరావడం దీని లక్ష్యం అన్నారు. ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్ లో బ్రీడర్ పార్మ్స్, హ్యాచరీస్, ఫీడ్ ప్లాంట్స్, బ్రాయిలర్ కాంట్రాక్ట్ ఫార్మింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, రెండరింగ్ మొక్కలతో సహా ఎండ్ టు ఎండ్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. కాశ్మీర్, పంజాబ్, అలీఘడ్, ఉన్నావ్, కృష్ణగంజ్,



ఔరంగాబాద్, బెల్గాం, జహీరాబాద్, కోయంబత్తూర్ వంటి ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఉన్న ఈ అలయన్స్ క్యూఎస్ఆర్ చెయిన్స్, ఆహార సేవలు, ప్రభుత్వ ఏజెన్సీలు మరియు ఈ కామర్స్ ప్లాట్ఫార్మ్స్ యొక్క విభిన్న అవసరాలను నెరవేర్చుటకు సిద్ధం అయిందన్నారు. ఇండియన్ పౌల్ట్రీ అలయన్స్ యొక్క స్థాపన భారతదేశపు పౌల్ట్రీ రంగములో ఒక ముఖ్యమైన మైలురాయని అన్నారు.

# సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీతో అల్లు అర్జున్ ను కలిసే అవకాశం

ముషీరాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :

ప్రముఖ కుకీ బ్రాండ్‌లలో ఒకటిగా వున్న సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందని ఆ సంస్థ ప్రతినిధి బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రత్యేక భాగస్వామ్యంలో భాగంగా సినిమా విడుదలకు ముందు సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ప్రత్యేకంగా తయారు చేసిన పరిమిత ఎడిషన్ పుష్ప-2 ప్యాక్‌లను విడుదల చేసిందన్నారు. అల్లు అర్జున్ తన ఐకానిక్ 'పుష్ప' అవతార్‌లో కనిపించే ప్రత్యేకమైన చిత్రాలు ఈ ప్యాక్‌లు కలిగి ఉంటాయన్నారు. అభిమానులకు వినియోగ దారులకు చిత్రాలు ఈ ప్యాక్ పై కలిగి ఆసక్తికరంగా ఇవి నిలుస్తాయన్నారు. అంతే కాకుండా 'బిగ్గెస్ట్ ఫ్యాన్ బిగ్గెస్ట్ ఫాంటసీ' పోటీతో సూపర్‌స్టార్ అల్లు అర్జున్‌ని కలిసే అవకాశాన్ని ఐదుగురు వ్యక్తులకి లభించేలా చేస్తుందన్నారు. ఈ పోటీలో పాల్గొనేవారు ప్రత్యేక ప్రచార మైక్రోసైట్ (www.biggestfan biggestfantasy.com)లో ప్రత్యేక ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్)



ఫిల్టర్‌ని ఉపయోగించి సెల్ఫీ తీసుకోవాలన్నారు. అద్భుతమైన బహుమతులు గెలుచుకునే అవకాశం పుష్ప స్టార్ ని కలిసే అవకాశం కోసం బ్రాండ్‌ను ట్యాగ్ చేస్తూ దానిని వారి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో పుష్ప స్టార్ ని ట్యాగ్ చేయాలన్నారు. ఇంతే కాకుండా పుష్ప స్ఫూర్తిని పురస్కరించుకుని డార్క్ ఫాంటసీ హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఐఎఫ్ హెచ్ఈ) యూనివర్సిటీలో భారీ 'ఫ్యాన్ ర్యాలీ'ని నిర్వహించిందని తెలిపారు.

# కలుషిత నీటి వ్యథ : బాధిత విద్యార్థులకు స్టేట్ కాజ్ విజెఐటి ఎన్జీవో సంస్థ బాసట

-వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటి ఫిల్టర్ ఏర్పాటు చేసిన స్టేట్కాజ్ విజెఐటి సంస్థ

ముషీరాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :



గత కొన్నేళ్లుగా కలుషిత నీటి సమస్యను ఎదుర్కొంటున్న వికారాబాద్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సుమారు 400 మంది విద్యార్థులకు నగరానికి చెందిన స్టేట్కాజ్ విజెఐటి ఎన్జీవో సంస్థ బాసటగా నిలిచింది. ఆ స్కూల్లో కలుషిత నీటి కీలక సమస్యను పరిష్కరించడంలో భాగంగా స్టేట్కాజ్ విజెఐటి విద్యార్థులు నిధులు సేకరించి స్కూల్ కు నీటి ఫిల్టర్ అందజేసి తను ఉదారతను చాటుకున్నారు. తద్వారా విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. తద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి కృషి చేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ కాజ్ విజెఐటి డివిజినల్ ప్రెసిడెంట్ నేహాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ పూజిత, ఇతర ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు వీక్షణ, విష్ణు, సోపియా, అన్విత్, అబ్దుల్లా, భూమిక తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్టేట్కాజ్ విజెఐటి డివిజినల్ ప్రెసిడెంట్ నేహాల్ మాట్లాడుతూ హైదరాబాద్లో విద్యార్థులు నిర్వహించే అతిపెద్ద ఎన్జీవో సంస్థ స్టేట్కాజ్ అని, గత 15 సంవత్సరాలుగా సమాజానికి విలువైన సేవలు అందిస్తోందన్నారు. ఈ సంస్థలోని ప్రముఖ విభాగాలలో ఒకటైన స్టేట్కాజ్ విజెఐటి గత 10 సం.లుగా సామాజిక అభివృద్ధికి ఎంతో మద్దతు అందిస్తోందన్నారు. మహిళా ఉపాధి అవకాశాల అభివృద్ధి నుంచి సమాజంలో వీధి దీపాలు ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహద పడుతూ, అనేక ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించి అనేక మంది జీవితాలను స్పృశించిందని వివరించారు. స్టేట్కాజ్ విజెఐటికి చెందిన విద్యార్థులు ప్రతినెల నిధుల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తారని, తమ తోటి విద్యార్థులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఇతర దాతల నుంచి విరాళాలు సేకరించి ఆ నిధులను సామాజిక అవసరాల కోసం వినియోగిస్తామన్నారు. తద్వారా సమాజంలో పేదరికం, విద్య, ప్రజారోగ్యం వంటి అనేక సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. తాజాగా స్టేట్ కాజ్ విజెఐటి విద్యార్థులు వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జెడ్పీహెచ్ఎస్) బాలుర స్కూల్లో ఇటీవల ఓ సర్వే నిర్వహించగా అక్కడ సుమారు 400 మంది విద్యార్థులు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్ఓ) నిషేధించిన బోరు నీటిని నేరుగా తాగుతూ అనారోగ్యాల బారిన పడుతున్నట్లు గుర్తించి ఆ సమస్య పరిష్కారానికి గాను నీటి ఫిల్టర్ నెలకొల్పామని నేహాల్ వివరించారు. స్టేట్ కాజ్ విజెఐటి సంస్థ చేస్తున్న సామాజిక సేవను కార్వాన్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, ఆర్ ఎస్ ఎస్ ప్రతినిధులు జి.శివరత్నం, ఎ.ప్రవీణ్ కుమార్ తదితరులు ప్రత్యేకంగా ప్రశంసించి ఆ సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

# ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో హెూంగార్డ్ ఆత్మహత్య యత్నం



ఘట్కేసర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో చర్లపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గని బుధవారం డీజిల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్న సిఐ, కానిస్టేబుల్ లు వచ్చి ఆపడంతో ప్రాణాపాయం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాబాద్ గ్రామంలో సర్వే నెం.258, 268 లలో హెూంగార్డు మహమ్మద్ గని కి 30 గుంటల భూమి ఉంది. ఈ భూమిని దాయాదులు ఆక్రమించాలని హద్దు రాళ్లను తొలగించారు. ఈ విషయంపై ఇరువురికి గొడవ జరిగింది. అయితే వారిపై ఘట్కేసర్ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచినా పట్టించుకోక పోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్ కి వచ్చి సిఐ ఛాంబర్ లో డీజిల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న పోలీస్ వాళ్ళు ఆపడం తో ప్రాణాపాయం తప్పింది, తరువాత పోలీస్ వాళ్ళు హెూంగార్డు కి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ విషయంపై ఫిర్యాదు తీసుకొని చట్ట ప్రకారం దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కార్మికులపై కక్ష కట్టిన వ్యాపారులు!

-పారిశుద్ధ్య వ్యవస్థపై నిఘా పెట్టని మున్సిపల్ యంత్రాంగం



తాండూర్ నవంబర్ 27 ప్రజా జ్యోతి :

తాండూరు మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సఫాయి కార్మికులు అనునిత్యం చెత్త సేకరణ కోసం పనిచేస్తున్నారు. ఏ మాత్రం విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న కార్మికులపై వ్యాపారులు కక్ష కట్టారా అనే విధంగా కనిపిస్తుంది వ్యవహారం. తాండూర్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడళ్ళ వద్ద రోజు రాత్రి వేళలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను పారవేయడంతో పాటు పారిశుద్ధ్య వ్యవస్థను చిన్నభిన్నం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కార్మికులు రోజు చెత్త సేకరణ చేసినప్పటికీ ఎక్కడ పడితే అక్కడ చెత్తను పారవేస్తూ డ్రైనేజీ వ్యవస్థను మూసుకుపోయేలా చేస్తున్నారు. తాండూరు ప్రధాన చౌరస్తా వద్ద పోలీస్ స్టేషన్ ముందు భాగంలోని మురుకు నీటి కాలువ వద్ద చెత్త పారవేసిన దృశ్యం కనిపిస్తుంది. అంతేకాకుండా పట్టణములోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద, అలాగే డి.ఎస్.పి కార్యాలయం, చర్చి సమీపంలో చెత్తను ఇష్టం వచ్చినట్లు పారవేస్తున్నారు వ్యాపారులు. ఒక్కరోజు కూడా విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న కార్మికులను విరామం లేకుండా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న వ్యాపారులలో మార్పు రాలేదనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అదృశ్యమైన బాలిక కోసం పోలీసుల నిరంతరం నిఘా

**-ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దింపిన ఎస్సై విఠల్ రెడ్డి**

**-పట్టణంలోని పలు ప్రాంతాలలో బాలిక ఫోటో చూపిస్తూ గాలింపు చర్యలు**




తాండూర్ నవంబర్ 27 ప్రజా జ్యోతి:

తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన స్వాతి అనే బాలిక ఈ నెల 22న ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదంటూ బాలిక నానమ్మ అయినా లాలమ్మ కరన్ కోట్ పోలీస్ లకు ఫిర్యాదు చేసింది. అట్టి విషయాన్ని సీరియస్ గా తీసుకున్న కరన్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి పలు కోణాలలో తనిఖీలు నిర్వహించారు. బాలిక ఆచూకీ కోసం గ్రామంలోని సిసి ఫుటేజ్ లతో పాటు అన్ని విధాలుగా ఆరా తీయడంతో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ ఆర్టీసీ బస్సులో తాండూరు పట్టణానికి చేరుకుందన్నట్లు నిర్ధారించుకున్న ఎస్ఐ విఠల్ రెడ్డి అదే కోణంలో ప్రత్యేక పోలీసు బృందాలతో బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కనిపించినా ప్రయాణికులతో పాటు పట్టణానికి వచ్చిన బాటసారులకు సైతం బాలిక ఫోటో చూయిస్తూ ఆచూకి కోసం ఆరా తీశారు. ఇదంతా గమనించిన ప్రజలు తప్పిపోయిన పాప కోసం కరన్ కోట్ పోలీసుల తనిఖీలతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎలాగైనా పాప ఆచూకీ కను గొనేందుకు ఏమాత్రం అవకాశం వచ్చిన చోటల్లా నిఘా పెట్టా మన్నారు పోలీసులు. గత ఐదు రోజులపాటు బాలిక అదృశ్యంపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న పలువురు ప్రయాణికులు కరన్ కోట్ పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు. బుధవారం చేపట్టిన తనిఖీలలో బాలిక ఆచూకీ లభించలేదు. దీంతో తాండూరు ప్రాంతంతో పాటు మరేక్కడైనా పాపను గుర్తించిన యెడల వివరాలు తెలియజేయడం కోసం కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఫోన్ నెంబర్ 8712670052 కు గాని తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డిలా 8712670017 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అయన కోరుతున్నారు.

# ఎన్ సి సి 76 దినోత్సవ వేడుకలు



జహీరాబాద్, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )

రంజోల్ శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్సిసి విద్యార్థులు ఎన్సిసి దినోత్సవం సందర్భంగా నవంబర్ 21 నుండి 26వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు 1వ రోజు చెట్ల పెంపకం 2వ రోజు వ్యర్థ పదార్థాల నిర్వహణ 3వ రోజు అనాథాశ్రమ సందర్శన 4వ రోజు రక్తదాన శిబిరంలో చివరి ఎన్సిసి పాట ఎన్సిసి ప్రతిజ్ఞతో ఎన్సిసి దినోత్సవ వేడుకలు ముగుస్తాయి కళాశాల విద్యార్థులు మరియు రంజోల్ పరిసర ప్రజలు 29 యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు ప్రిన్సిపాల్ డా .సువర్ణ లత మరియు ఎన్ సిసి, ఏ ఎన్ ఓ అధికారి లెఫ్టినెంట్ కె. సంతోషి తెలిపారు, ఈ కార్యక్రమంలో అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# SBI లోతుకుంట బ్రాంచ్ ద్వారా సీనియర్ సిటిజన్ దంపతుల డిజిటల్ అరెస్ట్ నివారించబడింది, 30 లక్షలు ఆదా

SBI లోతుకుంట బ్రాంచ్‌లో సుమారు 78 సంవత్సరాల వయస్సు గల ఒక సీనియర్ సిటిజన్ కస్టమర్, వృత్తి రీత్యా వైద్యుడు, అతని భార్య (డాక్టర్)తో కలిసి లోతుకుంటలో నర్సింగ్ హోమ్ నడుపుతున్నారు, ఈరోజు మధ్యాహ్నం 12:20 గంటలకు, కస్టమర్‌కు రంజిత్ నుండి కాల్ వచ్చింది. , అతను తనను తాను ఢిల్లీ కస్టమ్స్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు మరియు పేరులో 16 పాస్‌పోర్ట్‌లు మరియు ATM కార్డులతో కూడిన పార్శిల్ ఉందని పేర్కొన్నాడు. మలేషియా నుండి కస్టమర్ వచ్చారు. పార్శిల్ పంపిన వ్యక్తి గురించి కాల్ చేసిన వ్యక్తి కస్టమర్‌ని ఆరా తీశాడు. తనకేమీ తెలియదని కస్టమర్ చెప్పాడు. ఇది విన్న రంజిత్, కాల్ ఢిల్లీ క్రైమ్ పోలీస్ ఏసీపీ సునీల్ కుమార్‌కు బదిలీ చేయబడుతుందని కస్టమర్‌తో చెప్పాడు. అనంతరం బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు వివరాలను ఏసీపీ అడిగి తెలుసుకున్నారు. కస్టమర్ భయంతో వివరాలపై రాజీ పడ్డాడు. కస్టమర్ ఆధార్ కార్డు ఆధారాల ఆధారంగా 30 బ్యాంకు ఖాతాలు తెరిచామని, ఈ ఖాతాల నుంచి 88 కోట్ల మనీలాండరింగ్ మోసానికి పాల్పడ్డారని సునీల్ కుమార్ తెలిపారు. తదుపరి విచారణ చేపట్టాల్సి ఉందని, కస్టమర్ కొంత మొత్తం చెల్లించి పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందాలని సునీల్ కుమార్ తెలిపారు. ఖాతాదారుడి ఖాతాలో ఉన్న నిల్వల గురించి వారు అడిగారు. తన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ATM) ఖాతాలో 30 లక్షలు ఉన్నాయని కస్టమర్ బదులిచ్చారు. సునీల్ కుమార్ తన ఇంటి తలుపులన్నీ మూసేయమని కస్టమర్‌ని కోరాడు మరియు ఈ సంఘటనను ఎవరికీ చెప్పవద్దని ఆదేశించాడు మరియు అతని ATM ఖాతాను మూసివేసి నిధులను ఖాతాకు బదిలీ చేయమని కోరాడు. కస్టమర్ SBI లోతుకుంట బ్రాంచ్‌ని సందర్శించి, బ్రాంచ్ మేనేజర్ శ్రీ నవీన్ కుమార్‌ని కలుసు కున్నారు మరియు అతని ఖాతాను మూసివేయాలని మరియు అతని SBI ఖాతాకు నిధులను బదిలీ చేయాలని అభ్యర్థించారు. SCSS డిపాజిట్‌ను మూసివేయడానికి గల కారణాల గురించి బ్రాంచ్ మేనేజర్ ఆరా తీశారు, ఇక్కడ సాధారణంగా సీనియర్ సిటిజన్ తన జీవిత పొదుపును ఉంచుతాడు. ఈ 1-2 నిమిషాల స్వల్ప వ్యవధిలో, ప్రక్రియను వేగవంతం చేయడం కోసం మోసగాళ్ల నుండి కస్టమర్‌కు 3 కాల్‌లు వచ్చాయి. బ్రాంచ్ మేనేజర్ కస్టమర్ స్పష్టంగా కలవరపడుతున్నారని గమనించి, SCSSడిపాజిట్ మూసివేయడానికి గల కారణాలను మళ్లీ అడిగారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో ఉన్న తన భార్యకు బ్రెయిన్ హెమరేజ్ చికిత్సకు నిధులు అవసరమని కస్టమర్ చెప్పారు. బ్రాంచ్ మేనేజర్‌కు అనుమానం వచ్చి విషయం గురించి తన ప్రాంతీయ వ్యాపార కార్యాలయానికి సమాచారం అందించాడు. ప్రాంతీయ వ్యాపార కార్యాలయానికి అనుమానం వచ్చింది మరియు కస్టమర్ భార్య పేరుతో ఎవరైనా ఆసుపత్రిలో చేరిపోయారో లేదో తెలుసుకోవడానికి అపోలో హాస్పిటల్స్‌ను సంప్రదించగా, తమ ఆసుపత్రిలో అలాంటి పేషెంట్ ఎవరూ లేరని ఆసుపత్రి తెలిపింది. వెంటనే బ్రాంచ్ మేనేజర్ స్థానిక పోలీసు అధికారులను సంప్రదించారు. పోలీసులు బ్రాంచ్‌కు చేరుకుని కస్టమర్‌ను విచారించారు. కస్టమర్ సంఘటనల శ్రేణిని వివరించాడు మరియు అతను ఎలా గాయపడ్డాడు మరియు సుమారు 3 గంటల పాటు విపరీతమైన మానసిక ఒత్తిడికి గురయ్యాడు. శ్రీ నవీన్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ యొక్క చురుకైన విధానంతో అతను సీనియర్ సిటిజన్ కస్టమర్‌ను డిజిటల్ అరెస్ట్ నుండి మరియు అతను కష్టపడి సంపాదించిన 30 లక్షల డబ్బును కాపాడగలిగాడు. కస్టమర్ బ్రాంచ్ మేనేజర్‌కి కృతజ్ఞతలు తెలిపాడు మరియు కష్టపడి సంపాదించిన డబ్బును ఆదా చేసినందుకు మరియు అతనిని మానసిక వేదన నుండి విముక్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపాడు. కస్టమర్‌లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి మరియు ఏదైనా సందేహం ఉంటే మార్గ దర్శకత్వం /సహాయం కోసం సమీపంలోని బ్రాంచ్‌ను సంప్రదించాలి మరియు అను మానాస్పద లావా దేవీలు / సంఘటనలను వెంటనే 1930కి కాల్ చేయడం ద్వారా లేదా అధికారిక ప్రభుత్వ పోర్టల్ – www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయడం ద్వారా నివేది ంచాలి.

# పోగొట్టుకున్న ఆభరణాలు నగదును నిమిషాల వ్యవధిలో అప్పగించిన హయత్ నగర్ పోలీసులు

**– అభినందించిన వనస్థలిపురం ఏసిపి**

అబ్దుల్లాపూర్ మేట్ నవంబర్ 27( ప్రజా జ్యోతి)

ఓ మహిళ క్యాబ్ లో పోగొట్టుకున్న విలువైన బంగారు ఆభరణాలు నగదును నిమిషాల వ్యవధిలో పోలీసులు కనిపెట్టి బాధితురాలికి అప్పగించిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా అమీన్పూర్ కు చెందిన కారంపూడి సుప్రియ బుధవారం తన నివాసం అమీన్పూర్ నుండి ఎల్బీనగర్ కు ఉబెర్ క్యాబ్ బుక్ చేసింది. క్యాబ్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి ప్రవేశించినప్పుడు క్యాబ్ డ్రైవర్ ఏదుళ్ళ ప్రకాష్ తన తండ్రి ఆరోగ్యం బాగాలేదని కాల్ రావడంతో అతను వెంటనే ప్రయాణికురాలు కారంపూడి సుప్రియను హయత్ నగర్ బస్టాండ్ వద్ద దించి ఆసుపత్రికి వెళ్ళిపోయాడు.ఈ హడావుడిలో మూడు జతల చెవి పోగులు, ఉంగరం, ముక్కు ఉంగరం, వెండి పట్టీలు, 20వేల రూపాయల నగదు కలిగివున్న బ్యాగును ఆమె క్యాబ్ లోనే మర్చిపోయి క్యాబ్ దిగి తాను క్యాబ్లో బ్యాగు మర్చిపోయిన విషయం గుర్తుకు వచ్చి




వెంటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు క్యాబ్ డ్రైవర్ లొకేషన్ ట్రాక్ చేస్తూ 30 నిమిషాల వ్యవధిలో క్యాబ్ డ్రైవర్ ఆచుకుని కనిపెట్టి బాధితురాలు పోగొట్టుకున్న బ్యాగును వనస్థలిపురం ఏసీ పి కాశిరెడ్డి చేతుల మీదుగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు గౌడ్ తో కలిసి అప్పగించారు. ఈ సందర్భంగా తాను పోగొట్టుకున్న విలువైన బంగారు ఆభరణాలు నగదును 30 నిమిషాల వ్యవధిలోని తిరిగి అప్పగించిన హయత్ నగర్ పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిశ్చితార్థ మహోత్సవ శుభాకాంక్షలు

యాలాల్ నవంబర్ 27 ప్రజాజ్యోతి

నూతన దంపతులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాల నీ మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం అన్న రూ రాగాపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య కుమార్తె నిశ్చితార్థంలో లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నలుగురికి ఆదర్శంగా, శత వసంతాలు సంతోషాలతో జీవించి కుటుంబ సభ్యులకు మంచి పేరు వ్యాఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కొమ్ము గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రైతు శ్రేయస్సు కోసం పనిచేయండి

**షాద్ నగర్ నూతన మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" దిశా నిర్దేశం**

**మార్కెట్లో దళారీ వ్యవస్థను రూపుమాపాలి**

**రైతు నుండి మొదలు, హమాలీ దడువాయిల ప్రయోజనాలను కాపాడాలి**

**షాద్ నగర్ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం సభలో "ఎమ్మెల్యే శంకర్" కీలక వ్యాఖ్యలు**

**తనకు అలాంటి జీవితం అవసరం లేదన్న ఎమ్మెల్యే శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**పార్టీకి అండగా ఉండే వారికి పదవులపదవులు..!**





**నందిగామ, నవంబర్ 27(ప్రజాజ్యోతి) :** పార్టీకి నిరంతరం అందుబాటులో ఉండి కష్ట కాలంలో అండగా నిలబడిన కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని వారికి అన్ని అవకాశాలు అంది వస్తాయని దానికి ఉదాహరణ షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ఎంపికని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో నూతన చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మిగతా కమిటీ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అనంతరం రైతులను పార్టీ శ్రేణులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో విశ్వాసంతో పని చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి కుటుంబాలకు పార్టీ మంచి అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మధు జడ్పిటిసిలు శ్యామ్ సుందర్ రెడ్డి, విశాల, పి వెంకట్రామారెడ్డి, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు పట్టణ అధ్యక్షుడు ఇంకా సీనియర్ నాయకుల సమన్వయ కమిటీ ద్వారా నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. చౌదమ్మ గుట్ట ఆంజనేయస్వామి దయతో కొత్త కమిటీ ఆయన చెంతలో కొలువుదీరడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఎల్లప్పుడూ రైతులకు నూతన కమిటీ అందుబాటులో ఉండాలని కోరారు. మార్కెట్లో దళారీలు వ్యవస్థను నిర్మూలించాలని రైతు నుండి మొదలుకొని హమాలీలు దడువాయిలు అందరికీ న్యాయం జరిగేలా కమిటీ చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరగడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. నియోజకవర్గంలో కూడా 24 వేల మంది రైతాంగానికి గాను 180 కోట్ల రూపాయలు రుణమాఫీ రూపంలో అందాయని గుర్తు చేశారు. అధికారం ఎవరి సొత్తు కాదు.. అధికారం శాశ్వతం కాదని అది ఎవరి సొత్తు కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందడం తన పూర్వజన్మ సుకృతం అని కాంగ్రెస్ కార్యకర్తల కృషి పట్టుదల ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యే అయ్యానని ఈ రైతు ప్రభుత్వంలో తాను ఒక సభ్యుడుగా ఉన్నందుకు ఎంతో గర్విస్తున్నానని శంకర్ దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా అవకాశం రావడం జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనని తన పేరు చిరస్థాయిగా ఈ నియోజకవర్గంలో నిలిచిపోవాలన్నదే తన లక్ష్యం అని అన్నారు. కొంతమంది నియోజకవర్గాన్ని దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు. ఒకసారి ఎమ్మెల్యేగా పని చేస్తే అక్రమ మార్గంలో ఎన్నో సంపాదిస్తూ పేద ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ ప్రజలను ఇబ్బందుల గురిచేస్తూ కోట్లాది రూపాయల సంపాదించుకొని సుఖపడుతున్నారని తనకు అలాంటి జీవితం అవసరం లేదని శంకర్ అన్నారు. తను సంపాదించిన సంపాదనలో ఈ సమాజానికి ఖర్చు పెడతానని తన జీవనానికి సరిపడా వాటిని మాత్రమే పెట్టుకొని మిగతా వాటిని ఈ ప్రజల సంక్షేమానికి వినియోగిస్తానని అన్నారు. మీడియా సూచనతో ప్రభుత్వ కళాశాలను సందర్శించి అక్కడ మరమత్తు పనులు చేద్దామని ముందుగా అనుకున్నాను అని కానీ ఎంతోమంది ఆ కళాశాలలో చదువుకొని ప్రయోజకులు అయ్యారని అలాంటి కళాశాలకు ఎన్ని కోట్లయినా సరే తానే ఖర్చు చేసి విరాళాల ద్వారా సేకరించి కళాశాలను కట్టి తీరుతానని అన్నారు. జనవరి 26న స్లాబ్ పనులు మొదలు పెడతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే తన పేరు చిరస్థాయిగా ఉండాలని కోరుకుంటున్నానని తాను సంపాదించే సంపాదన ఎవరి శాపనార్థాల ద్వారా ఉండకూడదని కీలక వ్యాఖ్యలు చేశారు. భగవంతుడు ప్రజాసేవ చేసుకునేందుకు మంచి అవకాశం కల్పిస్తాడని అలాంటి ప్రజాసేవ చేసి తరిస్తూ మంచి పేరు గడించాలని కమిటీకి సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అడగగానే మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పందించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి భీష్మ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత ఆహారం ఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నాం:రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ.వి.నరసింహా రెడ్డి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్27:** నారాయణపేట జిల్లాలోని మాగనూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన పై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరుపుతున్నామని స్టేట్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ. వెంకట నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం హైదరాబాద్ నుంచి నారాయణ పేట జిల్లాలోని మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి పాఠశాల ఆవరణలో మీడియాతో మాట్లాడారు.పాఠశాలలో అన్నింటినీ స్టోర్ గది, బియ్యం స్టాక్, వంట గదిని పరిశీలించడం జరిగిందని,నీటి నమూనాలు సేకరించి పరీక్షించడం జరిగిందని తెలిపారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇకపై పాఠశాలలో రోజువారీ పరిశీలన ఉంటుందన్నారు.ప్రతి రోజూ తాజా కూరగాయలు, నాణ్యతతో కూడిన వంట సామగ్రిని భోజనం చేయడం జరుగుతుందని చెప్పారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ, తహసిల్దార్ లు క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తారన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన టీచర్స్, ఫుడ్ కమిటీ ల పర్యవేక్షణ ను రాష్ట్రంలోని మిగతా అన్ని స్కూల్లల్లో కూడా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఇక్కడి తహసిల్దార్,ఎంపీడీవో, ఉపాధ్యాయులతో పాటు, కొందరు జర్నలిస్టు మిత్రులు కూడా చేశారని, వారితో పాటు 400 మంది విద్యార్థులు భోజనం చేయగా వారిలో 20 మంది దాకా అస్వస్థతకి గురైనట్లు తెలిసిందని చెప్పారు. ప్రస్తుతం వారందరూ క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారని,వారిలో కొందరు బుధవారం పాఠశాలకు కూడా వచ్చారని ఆయన పేర్కొన్నారు.ఈ కలుషిత ఆహారం ఘటన తాలూకు విచారణ నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని ఆయన స్పష్టం చేశారు.అయితే ఒకే ఘటన మూడు సార్లు జరగడంతో విద్యార్థులలో మనో స్థైర్యం తగ్గిందని, అందుకే తాను, కలెక్టర్, ఎస్పీ వారితో మాట్లాడి, కలిసి తిని,వారికి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. పాఠశాలలో గత వారం రోజుల క్రితం జరిగిన కలుషిత ఆహార ఘటన పై విచారణ చేశామని, బయటి నుంచి తెచ్చిన నాసిరకం గుడ్ల తో కొంత సమస్య వచ్చిందని, విద్యార్థులు అస్వస్థతకు గురైన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అనంతరం మక్తల్ సామూహిక ఆరోగ్య కేంద్రానికి, ఆ తర్వాత మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించి విద్యార్థులకు మెరుగైన వైద్యం చేయించడం జరిగిందని ఆమె తెలిపారు. గుడ్ల తో పాటు పాఠశాల బయటి దుకాణాలలోని తిను బండారాలను తనిఖీ చేసి ల్యాబ్ కు పంపించడం జరిగిందని చెప్పారు. 400 మంది విద్యార్థులతో కొంతమంది కే అలా ఎందుకు జరుగుతుందని,సైకాలజీ కోణంలోనూ విచారణ చేయడం జరుగుతోందన్నారు. ఇక మంగళవారం నాటి ఘటనలో ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు స్వల్ప జ్వరంతో బాధ పడుతున్నట్లు తెలిసిందని, వారు స్వల్ప గాబరా చెందడంతో మిగతా విద్యార్థులు ఆందోళనకు గురయ్యారని కలెక్టర్ తెలిపారు. వారం కిందట జరిగిన ఘటన కూడా మధ్యాహ్న భోజనం వల్లే అని కాకుండా మిగతా కోణాల్లోనూ విచారణ జరుపుతున్నామని చెప్పారు. ఇకపై మళ్ళీ ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా అన్ని రకాల మెరుగైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్ ఉన్నారు.